సూర్య

చిత్తూరు | తిరుపతి

శనివారం | 27 ఏప్రిల్ 2024 | పేజీలు 9


# శ్రీవారిని దర్శించుకున్న భారత ఉప రాష్ట్రపతి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని శుక్రవారం ఉదయం భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఉప రాష్ట్రపతి శుక్రవారం ఉదయం తిరుమలలోని రచన విశ్రాంతి భవనంకు చేరుకున్నారు. అక్కడి నుంచి శ్రీవారి ఆలయానికి చేరుకున్న ఉప రాష్ట్రపతి టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరించిన అనంతరం ఉప రాష్ట్రపతి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం భారత ఉప రాష్ట్రపతి మీడియాతో

మిగతా 2లో

# చంద్రగిరిలో పులివెందుల సంస్కృతికి తెరలేపిన చెవిరెడ్డి

- మహిళలను గౌరవించే సాంప్రదాయం టీడీపీది
- నాగలమ్మ ఆలయాన్ని వైసిపి కార్యాలయం మార్చేశారు
- స్వార్ధ రాజకీయం కోసం కార్యకర్తల మధ్య చిచ్చు పెట్టొద్దు
- నన్ను కొట్టు ప్రజలు, కార్యకర్తలకు జోలికి రావద్దు
- నామినేషన్ రోజు దాడులు చేసింది మీరు నిందలు మాపైన.?
- అన్ని సంఘటనలకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రధాన కారకుడు
- ప్రమాణనికి నేను సిద్ధం నువ్వు సిద్ధమా
- చెవిరెడ్డికి పులివర్తి నాని సవాల్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రశాంతంగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో ప్రజలను ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రశాంత రెచ్చగొట్టి విభేదాలు సృష్టించి పులివెందుల సంస్కృతికి తెరలేపారని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. తిరుపతి ఆర్డిఓ కార్యాలయం వద్ద నామినేషన్‌లో జరిగిన దాడులుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రధాన కారకుడని చెబుతూ శుక్రవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాడులు ఘటనను మీడియాకు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ టిడిపి నామినేషన్ స్లాట్ రోజే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి నామినేషన్ వేసేలా అనుమతులు పొందరన్నారు. నామినేషన్ ప్రక్రియ మొదలు కాగానే 18వ తేదీ తొలి నామినేషన్ వేశానని, ఆ రోజే ఈఆర్ఓకు రానున్న 25వ తేదీ మళ్లీ నామినేషన్ దాఖలు చేస్తానని చెప్పానన్నారు. ప్రణాళిక ప్రకారం తాను నిర్ణయించుకున్న తేదీనే నామినేషన్ వేయడానికి వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందుగా నిర్ణయించుకున్న తేదీని మార్చుకొని ఈఆర్ఓకు వినతి పెట్టుకున్నారన్నారు. కావాలనే ఉద్దేశపూర్వకంగా తన కోడలు ఉన్న కారుపై వైసిపి కార్యకర్తలను

మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

## తిరుపతిలో నామినేషన్ల పరిశీలన ప్రారంభం

08 పేజీలో



# సంస్కృతం విద్య కాదు ఉన్నతికి మార్గం

- సంస్కృత భాషను యువత బావి తరాలకు అందించాలి
- పురాతన రాతప్రతుల సంరక్షణలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలి
- ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సంస్కృతం విద్య మాత్రమే కాదు విద్యార్థుల ఉన్నతకి మార్గదర్శిని, అలాంటి సంస్కృత భాషలో పరిపూర్ణ విజ్ఞానంతో సంస్కృతి భాషను యువత భావితరాలకు అందించాలని శుక్రవారం విశ్వవిద్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో ఆ యూనివర్సిటీ మూడవ స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ హాజరుకాగా వైస్-చాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్.క్రిష్ణమూర్తి, చాన్సలర్ ఎన్.గోపాలస్వామి ఘన స్వాగతం పలికి జాతీయ గీతాన్ని ఆలపించి స్నాతకోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ వినూత్న మార్గాల్లో పరిశోధనల ప్రోత్సాహంతో అభివృద్ధి చెందుతున్న సంస్కృతాన్ని ఆధునిక ప్రపంచానికి మరింత చేరువ చేయాలని కోరారు. పురాతన రాత ప్రతుల సంరక్షణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోని దానిపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలన్నారు. నేటి అవసరాలకు అనుగుణంగా సంస్కృతం అభివృద్ధి చెందుతూ, సంస్కృత అభ్యాసాన్ని మరింత సులభతరం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఓ భాషనైనా సమాజం వినియోగించి, సాహిత్యాన్ని కూర్చినప్పుడే ఆ భాష మనుగడ సాగుతుందని, భారతీయ వారసత్వానికి

మిగతా 2లో



స్నాతకోత్సవంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

## ప్రశాంత వాతావరణంలో
# ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం

### - కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో ఎన్నికల సన్నద్ధతపై సాధారణ అబ్జర్వర్లు, వ్యయ పరిశీలకులు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తో కలిసి సమీక్షించి మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అందరూ కలిసి సమన్వయంతో ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు, కలెక్టర్ అన్ని విధాల ఎన్నికల

మిగతా 2లో



## తిరుపతి అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులుగా కాయగూరల లక్ష్మీపతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అనంతపురం జిల్లా జనసేన పార్టీ నాయకులు, రాజకీయంగా సుదీర్ఘ అనుభవం కలిగిన కాయగూరల లక్ష్మి పతికి జనసేన పార్టీ క్రియాశీలక బాధ్యతలు అప్పగించింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ పోటీ చేస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎన్నికల పరిశీలకులను నియమించింది. అనంతపురంకు చెందిన కాయగూరల లక్ష్మీపతిని తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులుగా నియమిస్తూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ అప్పగించిన ఈ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి, జనసేన, టిడిపి, బిజెపి బలపరిచిన కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాస్ విజయానికి కృషి చేస్తానని కాయగూరల లక్ష్మీపతి పేర్కొన్నారు.



## నేడు చిత్తూరుకు సుప్రీంకోర్టు
# న్యాయమూర్తులు రాక

- చిత్తూరు జిల్లా కోర్టు భవనం ప్రారంభం
- జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఒకరోజు పర్యటనలో భాగంగా నేడు (శనివారం) సుప్రీంకోర్టు న్యాయమూర్తులు చిత్తూరు పట్టణానికి రానున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న శనివారం చిత్తూరు



మిగతా 2లో

## న్యాయమూర్తులు రాక

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా నూతన ప్రధాన న్యాయ స్థాన భవన సముదాయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడంలో భాగంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ మరియు సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్. వి. ఎన్.భట్టిలు చిత్తూరుకు రానున్నారన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఈ నెల 26న శుక్రవారం బెంగుళూరు నుండి బయలుదేరి రా.8.30 గం.లకు చిత్తూరు చేరుకొని రాత్రి బస చేస్తారని, మరుసటి రోజు ఉ.9.30 జిల్లా ప్రధాన న్యాయస్థానముల నూతన భవన సముదాయముల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మ.1.00 గం. లకు చెన్నై బయలుదేరి వెళతారన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్టి ఈ నెల 27 న శనివారం మదనపల్లె నుండి బయలుదేరి ఉ.8.30 గం.లకు చిత్తూరు చేరుకొని ఉ.9.30 జిల్లా ప్రధాన న్యాయస్థానముల నూతన భవన సముదాయముల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం మ.1.30 గం.లకు మదనపల్లె తిరుగు ప్రయాణమవుతారన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న భారత ఉప రాష్ట్రపతి

(మొదటి పేజీ తరువాయి...)

మాట్లాడుతూ, దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తిరుమల క్షేత్రం ప్రాచీన భారతీయ సంస్కృతి, నాగరికతలో మహోన్నతమైనదని చెప్పారు. టీటీడీ పరిపాలన, భక్తులకు అందిస్తున్న సేవలు అన్ని మతాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ భూమ్మీద నివసించే మానవాళిలో 1/6 వంతు భారతీయులని, పురాతన నాగరికతకు భారత భూమి జన్మస్థానమని వివరించారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఉప రాష్ట్రపతికి వేదాశీర్వచనం చేశారు. ఈవో శ్రీవారి శేష వస్త్రాన్ని, తీర్థప్రసాదాలను ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్‌కు అందజేశారు.





## టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు



టిడిపిలో చేరిన వైకాపా నాయకులకు కండువా కప్పి పార్టీలోకి స్వాగతిస్తున్న గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని దిగువమాసాపల్లి గ్రామ పంచాయతీ శెట్టిగారిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం నగరం లోని స్థానిక బీవీ రెడ్డి కాలనీ లోని నందు గల చిత్తూరు ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ నివాసంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు చిత్తూరు రూరల్ మండలం దిగువమాసాపల్లి గ్రామ పంచాయతీ శెట్టిగారిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేతలు వి రాజా నాయుడు, శ్రీరాములు నాయుడు, మురళీ, తంగరాజు, తాలంబేడు గ్రామ పంచాయతీకి ఓ. వెంకటాపురం గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి, హరిబాబు, సుబ్బా నాయుడు, కోదండ రెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## ముమ్మరంగా సాగుతున్న భరత్ దంపతుల ప్రచారం



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కె ఆర్ జె భరత్ శుక్రవారం నియోజకవర్గంలోని అడవి బూదు గూరు గ్రామంలో ముమ్మరంగా ప్రచారాన్ని చేపట్టారు. వారి వెంట తల్లి పద్మజ భార్య దుర్గ మేము సైతం అని ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలియజేశారు. ఈసారి ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని భరత్ ప్రజలను కోరారు. కుప్పంలో ప్రజలకు నేను ఎప్పుడు అందుబాటులో ఉంటానని కుప్పాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా యొక్క ముఖ్య ధ్యేయమని మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకు వేసి నాకు ఒక అవకాశం కల్పించాలని భరత్ మరియు వారి కుటుంబ సభ్యులు ప్రచారంలో ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వైయస్సార్ సిపి నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంస్కృతం విద్య కాదు ఉన్నతికి మార్గం

(మొదటి పేజీ తరువాయి...)

మూలమైన సంస్కృత వినియోగం మన దైనందిన జీవితంలో మరింత పెరగాలని సూచించారు. అనంతరం విశ్వవిద్యాలయం చాన్సలర్ ఎన్.గోపాలస్వామి స్నాతకోత్సవాన్ని కులాధిపతిగా వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి వివిధ కోర్సులలో ఉపాధి పొందిన 580 మంది విద్యార్థులకు ఉపస్థాపనం చేయగా ఛాన్స్ లర్ వాటిని ఆమోదించారు. ఈ సందర్భంగా చాన్సలర్ మాట్లాడుతూ ఈ స్నాతకోత్సవానికి ముఖ్యాతిథిగా విచ్చేసిన భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్, సుదేశ్ ధన?ర్ కి ధన్యవాదములు తెలియజేశారు. డిగ్రీలు, బంగారు పతకాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి అహర్నిశం కృషి చేస్తున్నటువంటి అధ్యాపకులు, ఉద్యోగులు అధికారులను అభినందించారు. విశ్వవిద్యాలయం న్యాక్ ఎ గ్రేడ్ సాధించడం అత్యంత గౌరవప్రదమని వివరించారు. సంస్కృత అధ్యాపనంలో విశ్వవిద్యాలయం దేశంలోనే ప్రథమస్థానంలో ఉండడం అత్యంత ఆనందదాయకమని వివరించారు. విభిన్న గహనమైన పరిశోధనలు విశ్వవిద్యాలయంలో చెయ్యాలని సూచించారు. మల్టీ డిసిప్లినరీ పాఠ్యక్రమాలను విశ్వవిద్యాలయంలో నూతనంగా ప్రవేశపెట్టాలని సూచించారు. సంస్కృత భాషను మరింతగా ప్రమోట్ చెయ్యడానికి మరింత కృషి చెయ్యాలని వివరించారు. దీనికి ముందుగా ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి తిరుపతి చేరుకున్న ఉపరాష్ట్రపతి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమల శ్రీనివాసుని సేవ భాగ్యం ఆ పరమాత్మునికి మరింత దగ్గరగా ఉన్నామన్న భావనని కలిగించిందని, నేరుగా



విద్యార్థులకు డిగ్రీల ప్రధానం చేస్తున్న ఉపరాష్ట్రపతి

భగవంతుని ఆశీస్సులు లభించిన అనుభూతి కలిగిందని, దేశ ప్రజలందరి క్షేమం కోసం ఆ కలియుగ ప్రత్యక్ష దైవాన్ని ప్రార్థించినట్లు తెలిపారు. సతీసమేతంగా తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్న ఆయన సామాజిక మాధ్యమంలో తన అనుభూతిని పంచుకున్నారు. తిరుమల శ్రీనివాసుని దర్శన భాగ్యం తన అదృష్టమని, శేషాచలం పర్వతాల మధ్య నిర్మలమైన వాతావరణంలో నెలకొన్న ఈ ప్రసిద్ధ పుణ్యం క్షేత్రం, భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వానికి మహోన్నత చిహ్నమని, దేశ పౌరుల ఆనందం, శ్రేయస్సు కోసం స్వామి వారిని ప్రార్థించినట్లు అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలోని వివిధ కోర్సుల్లో ఉపాధి సాధించిన 580 మంది విద్యార్థులను ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ ఆహ్వానించగా వారికి ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా డిగ్రీలుతో పాటు 67 మంది విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న విభాగాల డీన్స్, విభాగాధ్యక్షులు, అధ్యాపకులు, ఉద్యోగులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

## చంద్రగిరిలో పులివెందుల సంస్కృతికి తెరలేపిన చెవిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి...)

దాడికి ఉసుగొల్పారని, మహిళలను గౌరవించాల్సింది పోయి వారిపై దాడులకు పాల్పడడం వైసిపి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. తెలుగుదేశం పార్టీలోనే మహిళలకు సముచిత స్థానంతో గౌరవం దక్కుతుందన్నారు. గురువారం ఉదయం నుంచి వైకాపా నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడుతూ ఉద్దేశపూర్వకంగా నామినేషన్ చంద్రగిరి లోని నాగలమ్మ ఆలయంలో పూజలు చేపట్టేందుకు వీలు లేకుండా ఆలయాన్ని వైకాపా కార్యాలయంగా మార్చి తోరణాలతో నింపేసి ఇబ్బందులకు గురి చేశారన్నారు. నామినేషన్ అనంతరం పక్క ప్రణాళికలతో దాడి చేసేందుకు చంద్రగిరి ఆర్ సి పురం మండలాల కు చెందిన తమ కార్యకర్తలను రెచ్చగొట్టారన్నారు. దాడిలో జరిగిన సంఘటనలను ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసామన్నారు. చిత్తూరు జిల్లా వాసులు నెమ్మదస్తులైతే, చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పులివెందుల సంస్కృతిని తీసుకొచ్చారన్నారు. దాడులుకు ప్రధాన కారకుడు భాస్కర్ రెడ్డి అని ఆరోపించారు. మొదటగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థి కుటుంబ సభ్యులతో కలిసి ఈఆర్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడానికి వెళ్లిన సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రధాన అనుసరుడైన తొండవాడ సర్పంచి చంద్రమౌళీశ్వర్ రెడ్డి కుమారుడు తెలుగుదేశం పార్టీ జెండాను కిందేసి తొక్కడంతో ఘర్షణ వాతావరణం మొదలైందన్నారు. ఘర్షణ వాతావరణానికి కారణమైన సంఘటనలను వీడియో ద్వారా మీడియాకు చూపించారు. ఘర్షణ వాతావరణానికి కారకులైన వైసీపీ వారిపై ఈఆర్వో ఫిర్యాదు చేయకుండా టిడిపి వారిపై ఈసికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి ఘర్షణ వాతావరణం సృష్టిస్తారనే అనుమానంతో ముందస్తుగా వీడియోలు చిత్రీకరించామని, వీటి ఆధారాలతో ఎలక్షన్ కమిషన్ కు తాను ఫిర్యాదు చేశానన్నారు. తన సొంత గ్రామం పులివర్తి వారి పల్లి అని, ఇక్కడే ఆస్తులు కలిగి ఉన్నా నాన్ లోకల్ అని ప్రచారం చేయడం, చిత్తూరు రౌడీయిజం చేస్తున్నారని ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. చిత్తూరు ప్రజలు చాలా సౌమ్యులని, కడప, పులివెందుల సంస్కృతిని చంద్రగిరికి తీసుకువచ్చి ప్రశాంత వాతావరణము విఘాతం కలిగిస్తోంది ఎవరో ప్రజలందరికీ తెలుసన్నారు. చెవిరెడ్డి పై రెక్కీ నిర్వహించారని అబద్ధపు ఆరోపణలు చేశారని, ఏ ఆలయం వద్దకైనా వచ్చి ప్రమాణం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. ఈ విలేకరుల సమావేశంలో తిరుపతి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, డాలర్స్ గ్రూప్ చైర్మన్, తెలుగుదేశం యువ నాయకులు దివాకర్ రెడ్డి, గణపతి నాయుడు, ఈశ్వరయ్య, మధు, సునీల్, గోపీనాథ్ పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నామని వివరించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు లిసార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకులు 23 తిరుపతి (ఎస్.సి) పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ని 119- సర్వేపల్లి (ఎస్పీ ఎస్ ఆర్ నెల్లూరు) 120- గూడూరు (ఎస్.సి.) అసెంబ్లీ, 121సూళ్ళురుపేట (ఎస్.సి.) అసెంబ్లీ, 122 - వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు కరీగౌడ ఐఏఎస్‌లి, 23- పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని 167 - తిరుపతి, 168 - శ్రీకాళహస్తి, 169- సత్యవేడు (ఎస్.సి) అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్ సార్వత్రిక ఎన్నికల వ్యయ పరిశీలకులు. 23 తిరుపతి (ఎస్.సి) పార్లమెంటు నియోజకవర్గం - వ్యయ పరిశీలకులు ప్రదీప్ కుమార్‌లి, 166 - చంద్రగిరి, 167 - తిరుపతి, 168 - శ్రీకాళహస్తి, 169- సత్యవేడు (ఎస్.సి) నియోజకవర్గాలకు లివ్యయ పరిశీలకులు వి.జి శేషాద్రిలి, 120- గూడూరు (ఎస్.సి.) అసెంబ్లీ, 121 సూళ్ళురుపేట (ఎస్.సి.) అసెంబ్లీ, 122 - వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గాలకు వ్యయ పరిశీలకులు మీను ఓలా పోలీస్ పరిశీలకులు అరవింద్ సాల్వేలి వారు కలెక్టర్, ఎస్పీ తో కలిసి నియోజక వర్గ రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో చేపట్టిన ఎన్నికల సన్నద్ధత పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సెకండ్ ర్యాండమైజేషన్ ఆఫ్ పోలింగ్ సిబ్బంది ఏప్రిల్28, ఈవిఎం సెకండ్ ర్యాండమైజేషన్ ఆర్ఓ లతో మే1న, ఈవిఎం కమిషనింగ్ మే3న రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టడం జరుగుతుందని టైం లైన్ షెడ్యుల్ మేరకు చేపడుతున్నామని తెలిపారు. స్ట్రాంగ్ రూంల వద్ద సరిపడా సీసి కెమెరా ఏర్పాటు, భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేపట్టడం జరిగిందని, పిడబ్ల్యుడి, 85 సంవత్సరాల పైబడిన ఓటర్లకు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. 2140 పోలింగ్ కేంద్రాలలో 696 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, వీడియోగ్రఫీ, మైక్రో అబ్జర్వర్ల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల విధులు, బాధ్యతలు, పలు ఎన్నికల అంశాలపై బూత్ స్థాయి, అసెంబ్లీ నియోజకవర్గస్థాయి, సెక్టర్ అధికారులకు, పోలీస్ అధికారులకు, పోలింగ్ సిబ్బందికి తదితరులకు శిక్షణ ఇచ్చామన్నారు. ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ వివరిస్తూ ఎస్ఎస్టి, ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు, సీజర్ వివరాలు, సెబ్ వివరాలు తెలిపారు. 8 అంతర్రాష్ట్ర చెక్పోస్టులు, 10 అంతర్ జిల్లాల చెక్పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. నగదు, మద్యం, విలువైన లోహాలు, ఫ్రీ బీస్ తదితరాలు కలిపి జిల్లాలో సుమారు రూ.18.91 కోట్లు సీజ్ చేయడం జరిగిందన్నారు. సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా, నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు అందరూ కలిసి సమన్వయంతో చేపట్టాలని సూచించారు. వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల ఖర్చులకు సంబంధించి ఎన్నికల నిబంధనల మేరకు నియోజక వర్గంలో ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు రికార్డ్ నిర్వహణ పక్కాగా ఉండేలా చూడాలని, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జెసి ధ్యాన చంద్ర హెచ్ఎం, అదితి సింగ్, నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిల్లా నోడల్ అధికారులు, పోలీస్, రెవెన్యూ ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపి కి అండగా ఉందాం : పాశం సంధ్య రాణి



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** మహిళలను గౌరవించే రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ సతీమణి సంధ్యా రాణి అన్నారు. గూడూరు పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఆమె మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మహిళలకు సమాన ఆస్తి హక్కు కల్పించిన ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపాదించిన సూపర్ 6 పథకాలలో సింహభాగం మహిళలకు అండగా నిలిచే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు . మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్ని కల్లో గూడూరు అసెంబ్లీ నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న తన భర్త అయినటువంటి పాశం సునీల్ కుమార్, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గానికి బిజెపి తర ఫున పోటీ చేస్తున్న వరప్రసాద్ రావుల విజయానికి మహిళలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## చెట్టుపై నుండి పడి కల్లుగీత కార్మికుడి మృతి



**దొరవారిసత్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కలగుంట గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికులు అయినటువంటి రాపూరు గోపాల్ (50) శుక్రవారం తాటి చెట్టు పై కల్లు తీస్తూ ఉండగా ప్రమాద శాతవాతో అక్కడి నుంచి పడి మృతి చెందాడు. వివరాల మేరకు గోపాల్ కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇతను గత పది సంవత్సరాల నుండి కల్లు గీత కార్మికుడిగా పనిచేస్తూ తన కుటుంబాన్ని కాపాడుకుంటూ వచ్చేవాడు. ఇతను రోజులాగే శుక్రవారం కూడా ఉదయమున కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తున్న సమయంలో, తాటి చెట్టు పై నుంచి ప్రమాద శాతంతో అక్కడి నుంచి పడి మృతి చెందాడు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. గోపాల్ మృతి చెందడంతో తన కుటుంబీకులు భార్య పిల్లలు, కన్నీరు మున్నీరు గా ఏడవ సాగారు ఈ కేసును పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆదరించి ఓటు వేసి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాము- నెలవల విజయశ్రీ



**దొరవారిసత్రం మేజర్న్యూస్:** మీ గ్రామానికి వచ్చాం నన్ను ఆదరించి ఓటు వేసి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం అంటూ సూళ్లూరుపేట నియోజకవర్గం, తెలుగుదేశం, బిజెపి, జనసేన, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ అ న్నారు. ఆమె శుక్రవారం ఎన్నికల ప్రచార కార్య క్రమంలో భాగంగా నెల్బూరు పల్లి, ముచ్చల గుంట, మైలాంగం, నేలపట్టు, కొత్తపల్లి, ఆనేపూడి, మొదలగు గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పరసారత్నం, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, తిరుపతి నియోజకవర్గ ఆర్గనైజర్ దార రాజేంద్ర, తదితరులు పాల్గొని ఈ మూడు పంచాయితీలలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థికి సైకిల్ గుర్తుకి ఎంపీ అభ్యర్థికి తామర పువ్వు పై ఓటు వేయాలని తెలుగుదేశం పార్టీ పాలన వస్తే మహిళలకు రైతులకు, యువతి యువకులకు అందజేయు పథకాలను తెలియ జేసే కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, పామంజి శ్రీనివాసులు వంకా సుధాకర్ యాదవ్, సగిలాల రమణయ్య యాదవ్, పురుషోత్తం యాదవ్, ప్రసాద్ నాయుడు, రాజేంద్ర నాయుడు, నాగయ్య నాయుడు, మైనార్టీ నాయకుడు షబ్బీర్, మస్తాన్ బాబులు, కిషోర్ నాయుడు,ఏకొల్లు మాజీ సర్పంచి కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, యాగాని ఆదిముని, బద్ది వెంకటాచలం, బద్ది కాలయ్య, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సీతారాములు కుంభాభిషేక మహోత్సవం

**చౌడేపల్లి, మేజర్న్యూస్:** మండలంలోని వెంగళపల్లి పంచాయితీ మల్లెల వారి పల్లిలో సీతా లక్ష్మణ ఆంజనేయ సమేత రాములవారికి మహా కుంభాభిషేకం మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఉదయాన్నే వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ విగ్రహాలకు నాడీ సంతానము ప్రాణ ప్రతిష్ట ఒంటి కార్యక్రమాలు జరిగాయి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు రావడంతో మల్లెల వారి పల్లెలో పండుగ వాతావరణం నెలకొంది భక్తులకు ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.



# తెలుగుదేశం ప్రభుత్వంలోనే ముస్లింలకు న్యాయం

- ముస్లింలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా నిలబడిన వ్యక్తి చంద్రబాబు నాయుడు
- టిడిపిని గెలిపించేందుకు ముస్లింలందరూ సంసిద్ధం..
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా



**కుప్పం, మేజర్ న్యూస్:** ముస్లింలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా నిలబడే ఏకైక నాయకుడు చంద్రబాబునాయుడు అని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఆయన కార్యకర్తల విస్తరణ విభాగంకన్వీనర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు మరియు మాజీ ఎమ్మెల్సీ గౌనివాని శ్రీనివాసులు, నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్, మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు సర్దార్ అన్సర్, మునాఫ్ సోగడ బల్ల మైనార్టీ నాయకులు నిసార్ బనా వారితో కలిసి సోగడబల్ల మసీదు బయట చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని చంద్రబాబుతోనే ముస్లింల సంక్షేమం అని ముస్లిం సహోదరులతో ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ..వైసీపీ అధికారంలోకి రాగానే మైనార్టీల సంక్షేమం పూర్తిగా అడుగంటి పోయిందని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ జలగ జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారని..అలాగే ఉర్దూ అకాడమీ విషయంలో చంద్రబాబు నాయుడు పూర్తిగా న్యాయం చేస్తే జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు.ఎన్ఆర్సి యుసిసి సిఏఏ బిల్లులకు వైసీపీ పూర్తిగా లోక్సభలో మరియు రాజ్యసభలో పూర్తిగా మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే పూర్తిగా సంక్షేమ పథకాలు అన్యాయని జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింల ఓట్లతో గద్దెనెక్కి ముస్లింల యొక్క రక్తాన్ని పీల్చుకుని తిన్నారన్నారు.వైసిపి నాయకులు ముస్లింలపై చేసిన దౌర్జన్యాలు పై ఒక పుస్తకం రాయవచ్చన్నారు. వైసిపి పార్టీ కపట పార్టీ అని జగన్ రెడ్డి ముస్లింల ద్రోహి అని తీవ్రంగా దుయ్యబట్టారు.ఫోర్ పర్సెంట్ రిజర్వేషన్ విషయం సుప్రీంకోర్టులో ఉంటే దానికి వైసిపి నాయకులు ఫోర్ పర్సెంట్ రిజర్వేషన్ తీసేస్తానని చెప్పడం వారికి పిచ్చి ముదిరి మాట్లాడుతున్నారని తెలిపారు. ఏ విషయమైనా సుప్రీంకోర్టులో ఉంటే తీర్పు సుప్రీంకోర్టు ఇవ్వాలి తప్ప వైసిపి పార్టీ కాదని తెలిపారు. ఫోర్ పర్సెంట్ రిజర్వేషన్కి చంద్రబాబు ఎప్పుడు కట్టుబడి ఉండారని అది చంద్రబాబు వల్లే సాధ్యమని తెలిపారు. వైసిపి నాయకుల ఫేక్ మాటలు నమ్మవద్దని తప్పుడు ప్రచారాలతో గెలవాలని చూస్తున్నారు. రాష్ట్ర ప్రజల ముస్లింలందరికీ తెలుసు వైసిపి నాయకులు అలీబాబా 40 దొంగలు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు కన్నన్ మనీ మరియు ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వానికి... మరోసారి పట్టం కట్టండి

- వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్ రెడ్డి

**పెనుమూరు, మేజర్న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వంలో ఐదేళ్లలో ఇంటింటికి చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చూ డడం మన అందరి బాధ్యతను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు, నియోజకవర్గ పరిశీలకులు మహాసముద్రం



మండలంలోని దాసరపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైకాపా శ్రేణులు

దయాసాగర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెనుమూరు మండలంలోని దాసరపల్లి, పాపిరెడ్డిపల్లి, చార్వగానిపల్లి, సిపిఎస్ అగ్రహారం కాలనీ, తానామెట్ల, ఎగువ చెరువు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో లంచాలు, అవి నీతి లేకుండా, ఎవరి సిఫారసు లేకుండా, అర్హులైన ప్రత్యేక కుటుంబా నికి, పారదర్శకంగా పథకాలను అందించామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకర్రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మహాసముద్రం సురేష్ రెడ్డి, జడ్పీటీసీ దొరస్వామి యాదవ్, సింగల్ విండో అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్, మండల యువత అధ్యక్షుడు లోకేశ్రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, సర్పంచ్ జయ చంద్రారెడ్డి, బలిజిపల్లి నవీన్ కుమార్ రెడ్డి, రవి ఎస్సీ సెల్ దాము, నరసింహారెడ్డి, భూపతి నాయుడు వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలి

- కన్వీనర్ పి.హరినాథ్ రెడ్డి

**ఓజిలి మేజర్న్యూస్:** మండలంలోని ఇనుగుం ట గ్రామం నుండి శనివారం ఉదయం 7 గంటలకు సుళ్ళూరుపేట వైసిపి ఎమ్మెల్యే అ భ్యర్థి కిలివేటి సంజీవయ్య ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వైసీ పీ కన్వీనర్ పాదర్తి హరినాథ్రెడ్డి తెలిపారు. రావిపాడు, ఆర్మేనిపాడు, గుర్రంకొండ, సగు టూరు, కర్ర బల్లవోలు, పున్నేపల్లి , నెమళ్ళ పూడి, గ్రద్దగుంట పంచాయతీలలో ముమ్మ రంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నట్లు తెలియ జేశారు. ఈ ప్రచార కార్యక్రమానికి ఓజిలి మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకు లు, కార్యకర్తలు, వైసిపి అభిమానులు, ప్రిం ట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధు లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





# వైభవంగా సీతారాములు కళ్యాణం

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు రెండో పట్టణ పరిధిలోని తిలక్ నగర్ శ్రీ సీతా రామాంజనేయ క్షేత్రంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఆలయ సేవకులు, తిలక్ నగర్ ప్రజల సహకారంతో శ్రీ సీతా రాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మల్లాం ప్రాంతానికి చెందిన గూడలి సుధీర్ స్వామి, అర్చకుల ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్ర మం వేడుకగా జరిగింది. గూడూరు శ్రీ శివలలిత భరత నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో పిండి మల్లిక శిష్య బృందం భరత నాట్య కార్యక్రమం నిర్వహించారు. తిలక్ నగర్, ఇందిరానగర్, గాంధీ నగర్ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నృత్య గురువుకు ప్రోత్సాహకంగా పట్టణానికి చెందిన ప్రముఖ మొబైల్స్ వ్యాపార సంస్థ లక్కీ మొబైల్స్ అధినేత నవీన్ ప్రత్యేక బహుమతిని అందజేసారు. నృత్య విద్యార్థులకు జ్ఞాపికలను కటకం శంకర్ అందజేసారు. ఈ కార్యక్రమాల్లో సింహపురి విద్య సంస్థల వ్యవస్థాపకులు పానుగంటి సాయి సురేష్, శ్రీ సీతా రామాంజనేయ క్షేత్రం ధర్మకర్తలు ముంగర శ్రీధర్ నాయుడు, ఉడతా శరత్ యాదవ్, మద్దులూరు వెంకట సుబ్బరాజు(పెద్ద రాజు)జైన బోయిన కృష్ణయ్య,పద్మ,పూజారి నారాయణ శశి, కటకం శంకర్, ఉదయ్, నాగరాజు, శివ, మునీంద్రా తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది జగనన్న ప్రభుత్వమే

**- పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ప్రభాకర**

**సోమల, మేజర్ న్యూస్:** వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోని వస్తుందని రాబోయేది జగనన్న రాజ్యమే అని పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వ రరావు, వైస్ ఎంపీపీ ప్రభాకర ,సోమల మాజీ ఎంపీటీసీ రమణయ్య, సీనియర్ నేతలు బెంగళూరు సాంబయ్య అన్నారు.శుక్రవారం మండలం లోని ముంద్రివారిపల్లె,చిన్న సోమల గ్రామాలలో పుంగనూరు నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల మెనిఫెస్టో లో ఇచ్చిన ప్రతి హామీని 100 శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అర్హత ఉన్న అన్ని వర్గాల ప్రజలకు కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలను ఎలాంటి అవతవకలు లేకుండా గడప వద్దకే అందించినట్టు తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యదిక మెజారిటీతో గెలిపించా లని ఓటర్లను అభ్యర్థించారు. ఇరికిపెంట పంచా యతీలలో ఎంపీటీసీ వేముల హరినాథ, సర్పంచ్ రెడ్డప్ప ఆద్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ సింగిల్ విండో చైర్మన్ మొగిళప్పగారి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శ్రీరాములు,మాజీ ఎంపీటీసీ వసంతమ్మ, సచివాలయ కన్వీనర్లు ఐలా సూరి, అడుసుపల్లె సురేంద్ర,మల్లికార్జున రెడ్డి,ఇక్బాల్ బాషా, వెంకటరమణ,షాహీద్, బాషా, షావలీ, అగ్రహారం వెంకటరమణ, కాలనీ శ్రీరాములు,గౌస్ పీర్ సాహెబ్, శ్రీకాంత్, ముబారక్, పురుషోత్తం,నిహార్,ఐలా నాగేంద్ర,ఆటో మునిరాజ,ఆటో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జీడీ నెల్లూరు బరిలో 12 మంది అభ్యర్థులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం గురువారంతో ముగిసింది. శుక్రవారం నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి 21 మంది అభ్యర్థులు నామినేషన్లను సమర్పించారు. నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో తొమ్మిది మంది అభ్యర్థులను అధికారులు తిరస్కరించారు. దీంతో 12 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఆర్వో తెలిపారు.

# టీడీపీతోనే మహిళా సాధికారత సాధ్యం

**ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**
టీడీపీ పాలనలోనే మహిళల అభ్యున్నతికి, సాధికారతకు బాటలు పడ్డా యని ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ లు చెప్పారు. శుక్రవారం జిల్లా తెలుగ దేశం పార్టీ కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు తెలుగు మహిళా అధ్యక్షురాలు అరుణ అధ్యక్షతన చిత్తూరు నియోజకవర్గ మహిళా భేరి సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందడుగు వేసేందుకు నాడు ఎన్టీఆర్, తరువాత చంద్రబాబు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. నేడు జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళలపై జరుగు తున్న అకృత్యాలకు, అఘాయిత్యాలకు అంతే లేకుండా ఉంద ని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు స్త్రీని అబలగా చూసేవారు.. వారిని వంటింటికే పరిమి తం చేసేవారన్నారు. స్త్రీలకు గౌరవం, ధైర్యం, హక్కులు ఇచ్చి మహిళలను సాధికారంగా సమాజంలోకి తీసు కొచ్చిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. 1986లో ఎన్టీఆర్ స్త్రీలకు ఆస్తిలో సమానహక్కును కల్పించి చరిత్ర సృష్టించారు. మహిళల కోసం ప్రత్యేకంగా తిరుపతిలో పద్మావతి యూనివర్శిటీని తీసుకొచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేశారు. ఆయనవల్లే మహిళలు నేడు రాజకీయాల్లో ముందుకెళ్తున్నారు. తరువాత చంద్రబాబు హయాంలో ప్రతి కిలోమీటరుకు ప్రాథమిక పాఠశాల, మూడు కిలోమీటర్లలో అప్పర్ ప్రైమరీ, 5 కిలోమీటర్లకు హైస్కూలు వీటితో పాటు కాలేజీ, డిగ్రీకాలేజీ, ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారు. చంద్రబాబు తెచ్చిన ఐటీ వల్ల యువత మంచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.. వారి కుటుం బాలు బాగున్నాయి. చంద్రబాబు ముందుచూపుతో మహిళలకు డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చారు. 1997లో బాలికాశిశు సంరక్షణ పథకం ద్వారా ఆడపిల్ల పుడితే ఆ పిల్ల పేరున రూ.5వేలు బ్యాంకు అకౌంట్లో వేసి వారి అభివృద్ధికి నాంది పలికారు. 8 నుండి 10వ తరగతి చదివే విద్యా ర్థినులకు ఉచితంగా సైకిళ్లు ఇచ్చారు. దళిత మహిళ ప్రతిభా భారతికి ఏపీ చరిత్రలో మొదటిసారిగా శాసన సభ స్పీకర్ పదవిని ఇచ్చారు. దీపం, డ్వాక్రా రుణ మాఫీ, పసుపుకుంకుమ, అమృతహస్తం, నవజాత శిశు వులకు బేబీ కిట్లు, తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్, సామూహిక సీమంతాలు, తల్లికి వందనం, పెళ్లికానుక పథకాలను చంద్రబాబు అమలు చేశారని దగ్గుమళ్ళ చెప్పారు.ఇప్పుడు చంద్రబాబు మహిళా శక్తి ద్వారా 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు మహిళలకు నెలకు రూ.1,500 ఇస్తామని హామీ ఇచ్చారు. తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే పిల్లలకు ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ సంవత్సరానికి రూ.15 వేలు, దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు. ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఇస్తామని చంద్రబాబు మహిళలకు హామీ ఇప్పటికే ఇచ్చారని ప్రసాద్ రావు తెలిపారు.

**దిశ చట్టంపై గొప్పలు...** జగన్ పాలనలో మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాల గురించి చెప్పాలంటే సంవత్సరాలు సరిపోవు. చంద్రబాబు పాలనలో మహిళలు ధైర్యంగా బయట తిరిగేవారు..కానీ నేడు జగన్ పాలనలో ఆ పరిస్థితి లేదు. గతంలో ప్రొద్దుటూరులో 6సంవత్సరాల బాలికపై 60ఏళ్ల వృద్ధుడు అత్యాచారానికి పాల్పడితే ఆ నిందితుడిని కఠినంగా శిక్షించాలని చంద్రబాబు ఆర్డర్ వేస్తే..ఆ నిందితుడు ప్రాణభయంతో ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. జగన్ ప్రభుత్వం తెచ్చిన దిశ యాప్, పథకం ద్వారా మహిళలకు రక్షణ ఎక్కడా దొరకడం లేదు%ౌ%చట్టం కాగితాలకే పరిమితమైంది. మహిళలను మాయ చేయడానికి, మహిళలకు ఏదో చేస్తున్నామని చెప్పుకోవడానికే దిశ పథకాన్ని జగన్ అమలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో అరాచక పాలనను అంతమొందించ డానికి మహిళలు ఏకం కావాలని జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని ఆయన పిలుపునిచ్చారు.

అనంతరం చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ.. మహిళ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలు తీసుకొచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపారని తెలిపారు. ఇప్పుడు కూడా మహిళా సాధికారత కోసం సూపర్ సిక్స్ పథకాలలో ముఖ్యంగా మహిళా శక్తి పథకాన్ని ప్రత్యేకంగా తీసుకొచ్చారని తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ నుంచి టిడిపి అధినేత నారా చంద్రబాబు వరకు మహిళలకు పెద్దపీట వేసి, స్త్రీలు అన్ని రంగాలలో రాణించేందుకు అవకాశం కల్పించారని ఆయన తెలియజేశారు. మహిళలకు బాసటగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీనీ ఆదరించాలని గురజాల జగన్మోహన్ విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు మాజీ మేయర్ హేమలత, మాజీ ఎమ్మెల్యే సీకే బాబు సతీమణి లావణ్య మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యమన్నారు. మహిళా మణులకు ఆస్తిలో హక్కు కల్పించిన ఘనత టిడిపిదే అన్నారు. మహిళా సాధికారతే ధ్యేయంగా పని చేస్తున్న చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహిళా బేరి సదస్సులో జిల్లా అధ్యక్షుడు సి అర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు వైవీ రాజేశ్వరి, సీఎం విజయ, జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు బి ఇందిర, మాజీ మేయర్ కటారి హేమలత, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రాణి, సీకే లావణ్య, నగర మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి శ్రీదుర్గ, మాజీ ఎంపీపీ దిపశ్రీ, మాజీ జడ్పీటిసి సుమతి, కార్పొరేటర్ జయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ విక్టోరియా తదితరులు, తెలుగుదేశం బీజేపీ జనసేన పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం అభినయ్, గురుమూర్తులను గెలిపిద్దాం

**ఆటోనగర్‌లో ఎమ్మెల్యే భూమన ముమ్మర ప్రచారం**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర అభివృద్ధి తోపాటు ప్రజా సంక్షేమం కోసం వైఎస్ఆర్సిపి అభ్యర్థులు భూమన అభినయ్ రెడ్డి, డాక్టర్ గురుమూర్తులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే భూమన కరుణా కర్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్పొరేటర్ ఆరె ఉమా అజయ్ కుమార్ ఆధ్వర్య ంలో ఆటోనగర్లో 2వ డివిజన్ 228, 229, 230 పోలింగ్ బూత్ ల పరిధిలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి శుక్రవారం ఇంటింటా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. గడప గడపకు వెళ్లి కర పత్రాలు అందజేస్తూ,ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్, ఎంపీ అభ్యర్థి గురుమూర్తికి ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష, నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, మల్లం రవిచంద్రా రెడ్డి, వంశీ, కార్తీక్, మంజులమ్మ, శ్యామలమ్మ, శివ, హరి, జగన్నాథం, రాజ్ కుమార్, లోకేష్, నాగేంద్ర, నాగార్జున, వ్యాసారపు వెంకటేష్, చాంద్ బాషా, అరుణ్, దీనా యాదవ్ పాల్గొన్నారు.

## 4వ వార్డులో బియ్యపు వాణి రెడ్డి పర్యటన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బియ్యపు శ్రీవాణి రెడ్డికి 4వ వార్డుకు సంబంధించిన వైకాపా శ్రేణులు ప్రకాశం పంతులు శంకర్ రాజా సుధా శేఖర్ రమణమ్మ భారతి ప్రభాకర్ మహేష్ సురేష్ శ్రీను కృష్ణ మరియు కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఎన్నికల కురుక్షేత్రానికి ప్రజల సిద్ధం రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్నకు తోడుగా ఉంటామన్న అక్క చెల్లెమ్మలు జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలు, దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా, ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పగడాల రాజు, కంట ఉదయ్, బుల్లెట్ జయశ్యాం రాయల్, చందర్రాజు, పసల సుమతమ్మ, యుగంధర్ రెడ్డి, కందాటి ఈశ్వర్ రెడ్డి, రాఘవరెడ్డి, సుధాకర్, దాము రెడ్డి, గరికపాటి చంద్ర, రూపేంద్ర మణి, నాగమ్మ, మస్తానీ, అమర్, రాజేష్, సురేష్, వళ్ళం గోపి, విజయ్ కుమార్ నాయకులు మరియు స్థానిక్ వైఎస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాలకృష్ణ సభను విజయవంతం చేయండి



**వాకాడు, మేజర్ న్యూస్:** నందమూరి అభిమానులు, టిడిపి నాయకులు, కార్య కర్త లు, ప్రజలు గూడూరు లో జరిగే హిందూ పురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సభను విజయవంతం చేయా లని గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ పిలుపు నిచ్చారు.శుక్రవారం వాకాడు మల్లెపూలు సెంటర్లో ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ శనివారం గూడూరు లోని టవర్ క్లాక్ సెంటర్ లోనీ నందమూరి బాలకృష్ణ రానున్నారని ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు, అదేవిధంగా వాకాడులోని మల్లెపూలు సెంటర్ పాత గిరిజన కాలనీ, లోని బీసీ కాలనీ సునీల్ కుమార్ తిరిగారు. పేదల సమస్యలు తీరాలంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పార్టీ తరఫున తను గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, తుమ్మల మోహన్ నాయుడు,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ప్రమీల, జనసేన మండలాధ్యక్షుడు రౌతు శివకుమార్, మండల బిజెపి అధ్యక్షులు వల్లి ప్రసాద్, నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, చరణ్ రెడ్డి, మోహన్ నాయుడు, నెల్లూరు సుధాకర్ రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తుకు
# చంద్రబాబు పాలన రావాలి

**- రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి విజయబాబు**

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** భావితరాల భవిష్యత్తు కొరకు చంద్రబాబు నాయుడును రాష్ట్రంలో సీఎంగా చేసుకోవడం మన బాధ్యతగా భావించాలని ఓటర్లను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు కోరారు. శుక్రవారం పరమేశ్వర మంగళం గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్డీయే పక్ష ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నీ గెలిపించాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి మేలు చేకూరుతుందని తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాలు అయిన మహాశక్తి, యువగళం, అన్నదాత వల్ల చేకూరే ప్రయోజనాలు ప్రజలకు వివరించారు. నగరి నియోజకవర్గంలో గత పదేళ్ల కాలంగా వైసీపీ ఎమ్మెల్యే ఉండడం వల్ల అభివృద్ధి ఆగిపోయిందని, ఈసారి నియోజవర్గంలో భారీ మెజార్టీతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తాను గతం పై సంవత్సరాలుగా టిడిపి ప్రభుత్వంలో కొనసాగుతున్నానని తనను నమ్మిన ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటున్నానని తెలియజేశారు. ప్రజలు గుర్తించి సన్మానించడం సంతోషదాయకమని తెలిపారు. భవిష్యత్తు గ్యారెంటీ పథకాలతో తమకంతా ప్రయోజనం చేకూరుతుందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రవి నాయుడు, బాలాజీ నాయుడు, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పోతు గుంట విజయబాబు

# పేరుకే అభివృద్ధి... చేసిందేమీ లేదు

**స్మార్ట్ సిటీ పేరుతో భూమన దోపిడీ**

**కాలువలో వ్యర్థాలు తొలగించకపోతే మేం తీస్తాం : ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేశామని ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న ఎమ్మెల్యే భూమన కుటుంబం దోపిడీకి చెత్త కాలువలు నిదర్శనమని తెలుగుదేశం... బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. మారుతీ నగర్ మురికి కాలువలోని చెత్తను మధ్యాహ్నం వరకు తొలగించాలని, లేనిపక్షంలో కాలువలోని చెత్తను తొలగించకపోతే జనసేన, తెలుగుదేశం, బిజేపి పార్టీల కార్యకర్తలు తొలగిస్తారని చెప్పారు.
నగరంలోని 5,6,7,9 డివిజన్లలో ఆరణి శ్రీనివాసులు ఇంటింటి ప్రచారాన్ని శుక్రవారం టిడిపి క్లస్టర్ ఇన్ చార్జ్ జేబి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇంటింటి



ప్రచారంలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఆరణికి సంఘీభావం తెలిపారు. మహిళలు అడుగడుగున ఆరణి శ్రీనివాసులకు హారతులు పట్టి స్వాగతం పలికారు. తిరుపతి నగరాన్ని అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, ఆయన కొడుకు అభినయ్ రెడ్డీలు చెప్పుకోవడం తప్ప అభివృద్ధి ఏమి జరగలేదని ఆరోపించారు. స్మార్ట్ సిటీ గా తిరుపతిని కేంద్రం ప్రకటించి నిధులు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వ వాటాను తెప్పించడంలో ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి విఫలమైయ్యారని విమర్శించారు. మారుతీనగర్ లోని మురికి కాలువలో భారీగా వ్యర్థాలు చేరి నీరు నిలిచిపోవడం పట్ల చలించిన ఆరణి శ్రీనివాసులు శనివారం మధ్యాహ్నం లోపు వ్యర్థాలను తొలగించకుంటే తమ పార్టీల కార్యకర్తలు తొలిగిస్తారని ప్రకటించారు. మురికినీటి కాలువల్లో చెత్తను తొలగించలేని చెత్త ఎమ్మెల్యే, చెత్త డిప్యూటీ మేయర్ అభివృద్ధి గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. డిప్యూటీ మేయర్ గా అభినయ్ స్మార్ట్ సిటీ నిధులను దుర్వినియోగం చేసి దోపిడీలకి పాల్పడి దోచుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, మోహన్, నరసింహ యాదవ్, మబ్బు దేవనారాయణ రెడ్డి, అన్నా రామచంద్రయ్య, చినబాబు, దంపూరి భాస్కర్ యాదవ్, జనసేన నేతలు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, సుభాషిణి, వెంకట్ రాయల్, కిరణ్ రాయల్, ఆనంద్, బిజేపి నేతలు వరప్రసాద్, నాధముని రెడ్డి, భారీ ఎత్తున టిడిపి తెలుగుదేశం బిజెపి కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబును గెలిపించుకుందాం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**



రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీరాలంటే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీ పద్మ సరస్సుగిరిజన కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహిం చారు. ఏర్పాటు చేసిన సమావే ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలపై బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్టీసీ ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితం, పథకాలు చంద్రబాబును సీఎం చేయాలని రాను ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, ఎంపీ అభ్యర్థి దగ్గ మళ్ళ ప్రసాదరావు గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకులు నిధి యుగంధర్ జగన్నాథం దామోదరం, చంగల్ లు రాజేందర్ రెడ్డి, కృష్ణయ్య, కృష్ణంరాజు యాకోబు కుమార్ దేవా రాఘవ తిరుమల్ నాథ్, రాజశేఖర్ రవి యాదవ్ ఈశ్వర్ మురళి, జయచంద్ర యాదవ్. రాజయ్య నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యం

**- మహిళల అభివృద్ధి కోసం సూపర్ సిక్స్ పథకాలు : గురజాల ప్రతిమ**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని గురజాల ప్రతిమ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని 30, 31, 32 డివిజన్ల పరిధిలోని ఆశోకపురం, లాలు గార్డెన్, సీబీ రోడ్డు, పలమనేరు రోడ్డు, టెలిఫోన్ కాలనీ, రామ్ నగర్ కాలనీలలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నేతలతో కలిసి డివిజన్ల పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్ళి ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో లోని పథకాలను వివరించారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవటానికి దార్శనికుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని, ప్రజలందరూ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓట్లను వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రమీల ఆనంద్, కో అప్సన్ మెంబర్ కోలా కిరణ్, టిడిపి నేతలు సుధాకర్ నాయుడు, ఆనంద్, అన్సర్, భాను, చిన్ని, మున్నా, మోహన్, కమల్, కిరణ్, నవీన్, సతీష్ కుమార్, మోహన్ నాయుడు, మున్నా, కాజూరు లత, జనసేన నేతలు లోచన్, ఆరీఫ్, ధీరజ్, అంజలి, అరుణ పాల్గొన్నారు.



# తిరుపతిలో కూటమి నేతలు ముడుపుల రాజకీయం

**భూమన కుటుంబంపై అవినీతి విమర్శలకు దిగడం దౌర్భాగ్యం**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** స్వార్థం రాజకీయాలు, స్వలాభాపేక్ష నరనరాన జీర్ణించుకున్న తిరుపతిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమీ నేతలు ఎన్నికల నేపథ్యంలో మరో ముడుపు రాజకీయాలకు తెరలేపి తమ కుట్ర రాజకీయాలను బాబుపునుకున్నారని వైసిపి అధికార ప్రతినిధి, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ తీవ్ర స్థాయిలో విమర్శించారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతిలో కూటమి నేతల సిగ్గుమాలిన వ్యవహార శైలిపై మండపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో నెల రోజుల ముందే ఒక స్పష్టమైన నిబద్ధతో వైఎస్ఆర్సీపీ భూమన అభినయరెడ్డిని తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి విధి విధానంలో స్పష్టమైన సంకేతాన్ని అందించారన్నారు. అయితే నెల రోజులుగా టిడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నేతలు అభ్యర్థి ప్రకటనపై స్పష్టత లేకపోవడంతో ఎవరికి వారు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంపై పోటీ పడి దిక్కుమాలిన విమర్శలు చేస్తూ సీటు కోసం అర్రులు చాచిన విషయం తెలిసిందేనన్నారు. అయితే ఉన్న ఫలంగా టీడీపీ, బీజేపీ కాకుండా ప్యాకేజీ కోసం రాజకీయం చేసే జనసేన అధినేత పవన్ కల్యాణ్ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికేతురుడైన ఆరణి శ్రీనివాసులకు తిరుపతి సీటు



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి అధికార ప్రతినిధి, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ

ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నేతల వలస వచ్చిన నేత అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించి తాము సహకరించమని భీష్మించుకున్నారని తెలిపారు. అయితే ఇటీవల పవన్ కల్యాణ్ వ్యతిరేకులందరినీ పిలిపించి పంపకాల విషయంలో సృషత కల్పించడంతో వలస అభ్యరికి కూటమి నేతలు మద్దతు పలికి ప్రచారాలు చేపట్టారని ఆరోపించారు. ఆభుస్త్రత్యాన్ని వ్యతిరేకించిన కూటమి నేతలు ముడుపులు ఎంత తీసుకుని ఊడిగం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అడుగడుగునా బూటకపు మాటలతో, కుట్ర రాజకీయాలు నడిపే కూటమి నేతలు కుమ్ముపై తిరుపతి అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి నిరంతరం శ్రమించిన టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిపై వక్రబుద్ధితో ఎమ్మెల్యే అవినీతికి పాల్పడుతున్నారని విమర్శలు చేయడం వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనమన్నారు. టీటీడీ చైర్మన్ గా తిరుమల వాసులు అభివృద్ధి చేయడం, టీటీడీ కార్మికులకు జీతాలు పెంచడం, టీటీడీ ఉద్యోగులకు ఇంటస్థలాలు కల్పించడంలో ఎమ్మెల్యే భూమన తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. అంతేకాక తిరుపతి పేద బడుగు బలహీనవర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సుమారు 19 కోట్లు అందించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారని తెలిపారు. డెప్యూటీ మేయర్ గా ఎంతో పరిణితి చెందిన నాయకత్వం లక్షణాలతో భూమన అభినయరెడ్డి తిరుపతిని మాస్టర్ ప్లాన్ రోడ్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. నేడు ఎన్నికల వేళ తమ ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని, తాము చేసిన అభివృద్ధిని చూసి ప్రచారంలో ప్రజల ఓట్లు అడుగుతున్నారన్నారు. అయితే ఇందుకు భిన్నంగా తాము ప్రజలకు ఏమి చేస్తామో చెప్పక, భూమన కుటుంబంపై అవినీతి మరకలు వేస్తూ దుర్మార్గపు విమర్శలకు దిగడం దౌర్భాగ్యకరమన్నారు. తిరుపతి అభివృద్ధిని గాని, ప్రజల సంక్షేమాన్ని కాని ఏనాడు పట్టించుకోని కూటమి నేతలు వలస నేతతో జతకట్టి కుయుక్తులు పన్నుతూ వక్రబుద్ధితో ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. బూటకపు మాటలతో మభ్యపెట్టాలని చూసే కూటమి నేతల ప్రజలు నమ్మరని, రానున్న ఎన్నికల్లో భూమన అభినయరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడం తథ్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సీపీ నేతలు మోహన్ యాదవ్, చంద్రయ్య అరుణ్యాదవ్, బాబు నాయుడు, లవ్లీ వెంకటేష్, శ్రీసు యాదవ్, రమణ, నాగరాజు పాల్గొన్నారు.

## పులివర్తి నానికి సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశం అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ సంఘాల జేఏసీ యువజన అధ్యక్షులు, జనసేన జిల్లా నాయకులు నెలవాయి మురళి కృష్ణ పులివర్తి నానిని ఘనంగా సన్మానించి రానున్న ఎన్నికల్లో బీసీలందరూ ఏకతాటిపై నిలబడి చంద్రగిరి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ లను గెలిపించుకొని చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని కోరారు.



పులివర్తి నానిని సత్కరిస్తున్న మురళీకృష్ణ

# టీడీపీలో కష్టపడ్డ వారికి గుర్తింపు



టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి
డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ లో కష్టపడ్డ నేతకు కార్యకర్తకు మహిళలకు యువతకు తెలుగు తమ్ముళ్లకు ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం స్పష్టం చేశారు. తనకు పార్టీ అధిష్టానం నూత నంగా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం టిడిపి జాతీయ నేతలు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబులను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. వారి ఆశీస్సులు పొందిన తర్వాత మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ లైన్ లో పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడికి పార్టీ ఎప్పటికైనా గుర్తిస్తుందన్నారు. దీనిలో భాగంగానే తనకు ఈ రోజు లభించిన గౌరవమే ఉదాహరణ అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ తరపున తిరుపతికి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో ఉన్న తనకు పొత్తులో భాగంగా మహాకూటమికి తిరుపతి అసెంబ్లీ సెగ్మెంట్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నారా చంద్ర బాబునాయుడు నారా లోకేష్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సేవ చేసే దానికి ఇన్నేళ్లుగా పార్టీకి నిబద్ధత కలిగిన కార్యకర్త నుంచి నాయకునిగా ఎదిగినందుకు సరైన సముచితస్థానం కల్పిస్తానని మాట ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. నేడు ప్రజల కోసం వారి సమస్యలు తెలిసిన వాడిగా నా గళం ప్రజాగళంగా వినిపించగలనని నమ్మకంతో రాష్ట్ర అధికార ప్రతినిధిగా నాకు బాధ్యతలు పార్టీ పరంగా అప్పగించడం అభినందనీయమన్నారు. నాకు ఈ అవకాశం కల్పించిన నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా గౌరవంగా నిర్వర్తిస్తానని తిరుపతి తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుని సహకారంతో ముందుకు వెళ్తానని డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తెలియజేశారు.

# సుధీర్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

**ప్రముఖ వ్యాపారవేత్త కాసరం బాలాజీ**



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గం రాజకీయాల గురించి. అభివృద్ధి గురించి. వాస్తవాలు తెలుసుకొని మాట్లా డితే బాగుంటుందని శ్రీకాళహస్తి పట్టణం ప్రముఖ వ్యాపారవేత్త కాసారం బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంనీ పరిపాలించిన శాసనసభ్యులు నీలం సంజీవరెడ్డి మినహా అద్దూరు బలరామిరెడ్డి. గంగ సుబ్బ రామిరెడ్డి. చెంచు రెడ్డి. మునిరామయ్య. బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఎస్ సి వి నాయుడు. బియ్యపు మధుసూదన్ రెడ్డి, తదితర శాసనసభ్యులు శ్రీకాళహస్తి పట్టణంలో చదువుకొని రాజ కీయాలు వంట పట్టించుకోని రాజకీయాలు చేశారు, ప్రధా నంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి ఇక్కడ చదువుకొని కాలేజీ ఎన్నికలలో పోటీ చేసి శాసనసభ్యులు అయ్యారు, మీరు శ్రీకాళహస్తిలో చదవకనే రాజకీయాలు తెలుసుకోకనే ఎట్టబడితే అట్టా మాట్లాడి శ్రీకాళహస్తి నియో జకవర్గం ప్రజలు పరువు తీయవద్దు. నీవలన నియో జకవర్గం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీ నాన్న బొజ్జలు కోపాల కృష్ణారెడ్డి పరిపాలనలో ఏమి జరి గిందో అందరికీ తెలుసు. ఎవరు బాగుపడ్డారో తెలుసు. ఎవరు సర్వనాశనం అయ్యారో తెలుసు. రెండు రోజుల క్రితం శ్రీకాళహస్తి పట్టణంలో పిట్టల వారి వీధిలో డ్రైనేజీ పైప్ లీకేజీ గురించి మాట్లాడారు దీని గురించి నీకు వాస్తవాలు తెలుసా, ఈ పైపులు వేసింది గోపాలకృష్ణారెడ్డి కాదు, ఎస్సివి నాయుడు ఇవి తెలుసుకొని రాజకీయాలు చేయాలని బొజ్జల సుధీర్ రెడ్డికి కాసరం బాలాజీ హితవు పలికారు, డ్రైనేజీ పైపులు మీ నాన్న పరిపాలనలో నీవు ఎందుకు మరమ్మతులు చేయలేదు చెప్పగలరు.

# ఘనంగా మైనార్టీ నాయకుడి జన్మదిన వేడుకలు



మైనార్టీ నాయకుడు కరీం జన్మదిన వేడుకల్లో టీడీపీ శ్రేణులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** 9వవార్డు టిడిపి మైనారిటీ జనరల్ కార్యదర్శి ఎస్.కె అబ్దుల్ కరీం జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. టిడిపి ముస్లిం మైనారిటీ జనరల్ సెక్రెటరీప్రజా సేవకుడు అహర్నిశలు ప్రజా సమస్యలపై పోరాడే సోదరుడు ఎస్.కె అబ్దుల్ కరీంకు పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్య క్రమాల్లో క్రియాశీలకంగా మారుతూ మైనార్టీల అందరిని ఏకం చేస్తూ టిడిపి గెలిపే లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్న కరీంకు ఉమ్మడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తదితర పార్టీ శ్రేణులు అభినందనలు శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ సి సెల్ నాయకులు పాండు, టిడిపి కార్యదర్శి గోపీనాథ్,పార్టీ నాయకులు, గగన్ యాదవ్, శంకరయ్య, సారిక, జయంత్ యాదవ్, గాజుల భగత్, శ్రీనివాసులు, రాజా, నవీన్ కుమార్, మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ దహనం పిరికిపందల చర్య

**ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బొజ్జల సుధీర్ రెడ్డి స్వగ్రామం ఊరందూరుకు చెందిన వైకాపా కార్యకర్త దిలీప్ ను ఎన్నో ఏళ్లగా ఇబ్బంది పెడుతూ వస్తున్నారు. నిన్నటి దినం రానున్న ఎన్నికల్లో వైసీపీకి అండగా ఉంటున్న దిలీప్ ట్రాక్టర్ పై పెట్రోల్ పోసి నిప్పంటించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి హుటాహుటిన ఊరందూరు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎన్నికల సమయంలో



రైతన్నలను భయపెట్టాలని చూస్తూ ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడిన వారిపై వెంటనే పోలీస్ శాఖ వారు అలాగే ఎన్నికల కమిషన్ వారు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గత 30 సంవత్సరాలుగా శ్రీకాళహస్తిలో ఇటువంటి సంఘటనలు జరగలేదని కానీ నేడు గత 6 నెలలుగా సుధీర్ రెడ్డి వైకాపా వాలను భయభ్రాంతులు చేస్తూ ఏదో ఒక విధంగా లొంగబడుచుకోవాలని చూస్తున్నారని తెలిపారు. అలాగే దిలీప్ కుటుంబానికి బొజ్జల కుటుం బం నుండి ప్రాణహాని ఉందని వారికి తక్షణమే పోలీసులు రక్షణ కల్పిం చాలని వీరికి ఏమైనా జరిగితే దానికి పూర్తి బాధ్యులు బొజ్జల కుటుంబమే అవుతారని తెలిపారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల
# ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణ ప్రముఖులు మాజీ ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ వల్లమ కన్నయ్య ముదిరాజ్ శుక్రవారం వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వారికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి వైఎస్ఆర్సీపీ



వైయస్సార్ పార్టీలో చేరుతున్న ముదిరాజ్ సంఘం నాయకుడు
శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగనన్న సం క్షేమ పథకాలకు శ్రీకాళహస్తిలో మధుసూదన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్ని కల్లో మధు గారిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో బర్రి హేమభూషణ్ రెడ్డి, భాస్కర్ ముదిరాజ్, అడ్వకేట్ శేఖర్, లాయ లక్ష్మీపతి రెడ్డి,సుధాకర్ శేఖర్,పుట్ట హరినాథ్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.



టీడీపీలో చేరుతున్న అక్కుర్తి గ్రామస్తులు

# అక్కుర్తి గ్రామస్తులు టీడీపీలో చేరిక

**తెలుగుదేశం నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో అక్కుర్తి హరిజనవాడ నుంచి 50 మంది టీడీపీలో చేరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ -జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వారు. శ్రీకాళహస్తి మండలం, అక్కుర్తి గ్రామం నుంచి నరేంద్ర, లాలుప్రసాద్,పవన్ సాయి, బాలు, గంగాధరం, ముని, గంగయ్య,ప్రేమ చందు, తిరుపాల్,మునస్వామి, పవన్ కళ్యాణ్,నాగ, మధు, బాలు,ఈశ్వర్, గోవర్ధన్ మరియు 50 మంది టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు మరియు ఎమ్మెల్యే చేస్తున్న దౌర్జన్యాలను భరించలేక బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పాలన కోసం బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు తెలుపుతూ వారి గెలుపు కోసం కృషి చేయడానికి పార్టీలో చేరామని తెలిపారు.

# నిబద్ధతకు నిదర్శనం కృపా లక్ష్మి

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి ధనంజయల్ రెడ్డి**



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** నిబద్ధతకు నిదర్శనంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి నిలిచారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేట ధనంజయల్ రెడ్డి ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. నీతి నిజాయితీ, విశ్వసనీయత గల మహోన్నతమైన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అటువంటి పార్టీలో ఉంటూ వైయస్సార్ పార్టీలో భాగ స్వామిగా ఉంటూ తండ్రి అధికారంలో జోక్యం చేసుకోకుండా గంగా ధర నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకున్న కృపాలక్ష్మిని ఆదరించాలని ఆయన అన్నారు. అవకాశవాద రాజకీయాలకు నిలయమైన కూటమి అభ్యర్థులు గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పోటీ చేయడం ఇదే ప్రథమము అని ఆయన అన్నారు. విశ్వాసాలకు తిలోదకాలు ఇస్తున్న కూటమి అభ్యర్థులు ను ప్రజలు విశ్వసించే స్థా యిలో లేరన్నారు. జీడి నెల్లూరులో కృపా లక్ష్మి గెలుపు ఖాయమన్నారు.

## కలెక్టరేట్లో నామినేషన్ల పరిశీలన

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి కలెక్టరేట్లో నామినేషన్ల పరిశీలన (స్క్రూటిని) ప్రక్రియ ప్రారంభమైంది. తిరుపతి కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం ఉదయం తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ప్రవీణ్ కుమార్. నిర్వహించారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పరిశీలించిన 23- పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని 167 - తిరుపతి, 168 - శ్రీకాళహస్తి, 169- సత్యవేడు (ఎస్.సి) అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్ . పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ పెంచల కిషోర్, అభ్యర్థులు.. నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో పోలీస్ శాఖ వారు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు.

## ఆంధ్ర రాష్ట్రాభివృద్ధి బాబుతోనే : కేవీ నాయుడు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంద్ర రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని సూళ్లూరు పేట నియోజకవర్గ రైతు ఉపాధ్యక్షులు కెవి నాయుడు అన్నారు. మండలంలోని కానూరు, తల్వాయిపాడు అరుంధతి వాడ నందు బాబును మళ్ళీ రప్పిద్దాం అను కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఏ పథకాలు ప్రజలకు అందబోతున్నాయో ప్రజలకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెలవల విజయ్‌శ్రీకి సైకిల్ గుర్తుపై, తిరుపతి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలుగపల్లి వరప్రసాద్ ను కమలం పువ్వు గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏంపల్లి వెంకటేశ్వర్లు, గంగాభత్తిన రామకృష్ణ, రాజశేఖర్, వాకిలి సుధాకర్, చలపతి, నెలవల ప్రసాద్, వేంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘనపై జరిమాన



**సోమల, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలో ఇంతకు మునుపు భద్రతా చర్య కింద పరిమితమై తరువాత నిభందనలను ఉల్లంఘించిన వ్యక్తులను తహసీల్దారు నాగరాజ ముందు శుక్రవారం హాజరు పరిచినట్టు ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు. ఆయన వివరాల మేరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన మరియు ష్యూరిటీ బాండ్ల నియమాలు, నిభందనలను ఉల్లంఘించిన ముగ్గురికి రూ.40 వేలు తహసీల్దారు జరిమానా విధించినట్టు తెలిపారు.

## వలంటీర్లు రాజీనామా



**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం కొక్కుపాడు సచివాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కొక్కుపాడు గ్రామానికి చెందిన 10 మంది వాలంటీర్లు, ఉత్తమ నెల్లూరుకు చెందిన ఒక వాలంటీరు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. శుక్రవారం వారు రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు సమర్పించారు. వాలంటీర్లు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రభుత్వానికి వారధిగా లబ్ధిదారులకు అందజేశామన్నారు. వృద్ధులకు ,వికలాంగులకు, వితంతువులకు, అనారోగ్యంగా ఉన్న రోగులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశామన్నారు. అలాంటిది వాలంటీర్లను ప్రతిపక్ష పార్టీలు హేళన చేస్తున్నాయన్నారు. అందుకు మనస్థాపం చెంది తాము స్వచ్ఛందంగా విధుల నుంచి తప్పుకుంటూ రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు.

## ఎన్నికల ప్రచారంలో గువ్వల రమేష్ రెడ్డి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దుర్గసముద్రం గ్రామ పంచాయతీ దుర్గసముద్రంలో మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి)ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింకి వెళ్లి కరపత్రాలను ఇస్తూ, తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ ఈసారి పుంగనూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్ర రెడ్డి కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అదేవిధంగా రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఒక్కో సిలిండర్‌పై రూ.60ల అదనం

**ఇష్టంగా ఉంటే తీసుకో-లేకుంటే పో**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో శబరీ గ్యాస్ ఏజెన్సీ నందు అధికరేట్లకు గ్యాస్ అమ్ముచున్నారని అందిన సమాచారం మేరకు నేటిదినపత్రిక సూర్య చేసిన స్టింగ్ ఆపరేషన్‌లో దిమ్మతిరిగే నిజాలు ప్రస్తుతం ప్రభుత్వం వారు నిర్ణయించిన వంట గ్యాస్ ధర 839 రూపాయలు మాత్రమే. ఐతే గ్యాస్ ఎజెన్సీ వారు మాత్రం ఖరాకండగా 870 రూపాయలు వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా గ్యాస్ డోర్ డెలివరీ చేస్తే 900రూపాయలు వసూలు చేస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీ వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్నోసార్లు పట్టుబడిన గ్యాస్ ఏజెంట్లు గతంలో రెండుమూడు సార్లు హెచ్చరిం చడం కూడా జరిగింది. గ్యాస్ చుట్టుప్రక్కల చారాల, దుర్గ సముద్రం గ్రామాలకు తీసుకొని వెళ్తే ఖచ్చితంగా 900 రూపాయలు చెల్లించుకోవల్సిందే. ఐతే ఈ




విషయం పైన పౌరసరఫరా అధికారులను అడుగుదాం అనుకుంటే ఇక్కడ ఎవరూ అందుబాటులో లేరు. తనిఖీలు కూడా చేయడం లేదు. కావున చేసేదిలేక ప్రజలు ఎజెంట్ ఎంతచెప్పితే అంతే ఇచ్చుకోవాల్సి వస్తుంది. ఎవరైనా గ్యాస్ బిల్లు అడిగితే ఇస్తానని చెప్తారు గాని ఇప్పటి వరకు గ్యాస్ బిల్లులు జనరేట్ చేయనేలేదు. ఇటువంటి ఏజెన్సీలపై అధికారులు ఎందుకు దాడులు నిర్వహించడం లేదు. ప్రభుత్వం వారు ఎందుకు ఇటువంటివాటిని కట్టడి చేయడం లేదని ప్రజలు వాపోచున్నారు. ఎవరైనా గట్టిగా మాట్లాడితే గ్యాస్ ఏజెంట్ మోహన్ భార్య ప్రజలను కసురు కోవడం, రేటు ఇంతే ఇష్టంగా ఉంటే తీసుకోండి లేదంటే ఊరుకోండి అంటుంది. అంతేకాకుండా ఎవరైనా గట్టిగా మాట్లాడితే గ్యాస్ బుక్ చేయండి. మెసేజ్ వచ్చినతర్వాత రండి అంటూ మాట్లాడు తుందని ప్రజలు వాపోచున్నారు. అంతే కాదండోయ్ మనం గ్యాస్ సిలెండర్ బుక్ చేయకపోయినా మన నెంబర్ పై డిలివరీ వచ్చినట్లు మెసేజ్ కూడా వస్తుంది. అంతెందుకు ఈ నెలలో ఎన్ని సార్లు స్టాకు వచ్చింది. ఎన్ని ఆన్ లైన్,ఆఫ్ లైన్ బుకింగ్ అయ్యాయో రికార్డులు చూపమనండి. ఒక సిలిండర్ పైన అరవై రూపాయలు అంటే ఒక నెలకు అతని అక్రమ సంపాదన ఎంతో ఒకసారి ఆలోచించండి. గ్యాస్ బండి డ్రైవర్ ఒక వేళ ఎక్కువ తీసుకొని ఉంటే అతని పైన మీరు ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టలేదు. కావున సంబందిత అధికారులు గ్యాస్ ఎజెన్సీని వెంటనే సందర్శించి, అవకతవకలపై చర్యలు తీసుకొని ఏజెన్సీ లైసెన్సు రద్దుచేయాలని ప్రజలు కోరుచున్నారు.

## క్రేన్ ఢీకొని వ్యక్తి మృతి



గుర్నాథ్ రెడ్డి (ఫైల్)



మృతి చెందిన గుర్నాథ్ రెడ్డి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** క్రేన్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్ర వారం మండల కేంద్రమైన పెనుమూరులో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కత్తిరెడ్డి పల్లి గ్రామా నికి చెందిన టి గురునాథ్ రెడ్డి(42) వ్యక్తి వ్యవసాయ సామాగ్రి కోసం ద్విచక్ర వాహనంపై పెనుమూరు కువచ్చి తిరుగు ప్రయాణంలో ఓ పెట్రోల్ బంక్ మలుపు వద్ద వెనక నుండి వస్తున్న క్రేన్ వాహనం ద్విచక్ర వాహనాన్ని వెనకవైపు ఢీకొనడంతో గుర్నాథ్ రెడ్డి క్రేన్ వాహనం కింద పడిపోయాడు దీంతో గుర్నాథ్ అడిగితే తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే క్రేన్ నడిపే డ్రైవరు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంతోనే ఈ ప్రమాదం జరిగిన స్థానికులు వాపోతున్నారు. సంఘటన స్థలంలోని స్థానికులు గుర్నాథ్ రెడ్డిని హుటాహుటిగా పెనుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అప్పటికే గుర్నాథ్ రెడ్డి మృతి చెందినట్లు వైద్యాధికారులు నిర్ధారించారు. దీంతో పెనుమూరు పోలీసులు కేసు నమోదు చేసి క్రేన్ వాహనాన్ని డ్రైవర్ని అదుపులో తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చిత్తూరు ఎంపీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పాటూరు మధు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:**



చిత్తూరు జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థిగా అనుపల్లి గ్రామానికి చెందిన పాటూరు శేఖర్ తనయులు పాటూరు మధు గురువారం నామినేషన్ పత్రాలను చిత్తూరు కలెక్టర్ షన్మోహన్ సగిలి అందజే శారు. మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేయడానికి ఎన్నికలలో పోటీ చేస్తున్నానన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కృషి చేస్తానని ఆయన అన్నారు. మే 13న జరిగే సాధారణ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఆయన కోరారు.

## వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడింది

**- టీడీపీ అభ్యర్థి పాశం సునీల్**



**వాకాడు, మేజర్‌న్యూస్:** వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందని టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపికి ఓటు వేయాలని గూడూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ కోరారు. వాకాడులో రెండవ రోజు శుక్రవారం టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ ఇంటింటికి వెళ్లి టిడిపికి ఎందుకు ఓటు వేయాలో వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ, వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందన్నారు. సామాన్యుడి జీవనం భారంగా మారింది. నిత్యవసర సరుకులు, బస్సు చార్జీలు, కరంటు బిల్లులు గణనీయంగా రేట్లు పెరిగి పోయాయన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా సహజ వనరులను వైకాపా నాయకులు దోచుకోవడం జరిగిందన్నారు. పరిశ్రమలు రాకపోవడం వలన ఉద్యోగ అవకాశం లేక నిరుద్యోగులు పెరిగిపోతున్నారన్నారు. తమ ప్రభుత్వం అధికారం లోకి రాగానే నిరుద్యోగు లకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రస్తుతంతిరుపతి జిల్లాలో వున్న గూడూరు నియోజకవర్గంను నెల్లూరు జిల్లా లో చేరుస్తామని చంద్రబాబు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు కేవల్లి ప్రసాద్,పామంజి కృష్ణయ్య, వాకాటి సంపత్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు రౌతు శివకుమార్, మాజీ జెడ్పిటిసి ప్రమీల, టిడిపి నాయకులు కోట శ్రీనివాసులు,కుంచం దయాకర్, దోసకాయల కృష్ణమూర్తి, శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, మామిడి గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

## మామిడి, పాడి రైతులను ఆదుకుంటాం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంకాలం చిత్తూరు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జగపతి బాబు, పలమ నేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బివిఎం శివశంకర్ ఆధ్వ ర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో ఉన్న మామిడి రైతులను,పాడి రైతులనుకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆదుకుంటామన్నారు. అదేవిధంగా చిత్తూరు లో ఉన్న విజయ డైరీని వైసీపీ ప్రభుత్వం అమూల్‌కు అప్పగించి



ందన్నారు. టిడిపి బిజెపి ప్రభుత్వాలకు ఓటు వేస్తే అది మోడీకి ప్రభుత్వానికి వేసినట్లే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హెూదా సాధ్య మవుతుందన్నారు. ప్రత్యేక హెూదా ఏపీకి ఇస్తే పోల వరం అమరావతి వంటి నగరాలకు పరిశ్రమలు వచ్చే యువతకు ఉద్యోగ ఉపాధి కలిగించడం జరు గుతుందన్నారు. పాడి రైతులకుకమిషన్లు చెల్లించ కుండా ఈ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుంద న్నారు. పలమనేరు నియోజకవర్గం లోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో త్రాగు నీటి సమస్య లేకుండా చూస్తానన్నారు. ఈ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలు ప్రజలపై దళితులపైన ఎన్నో దాడులుచేశారన్నారు. ఇలాంటి ప్రభుత్వాలకు దళితుల ఓట్లు అడిగే నైతిక హక్కులేదన్నారు. ఈ కార్యక్రమంలోడిసిసి అధ్యక్షులు వేణుగోపాల్,రవీంద్రారెడ్డి,పైరోజ్, భాస్కర్ రెడ్డి, ఇనాయితుల్లా, దొరస్వామి, నాగరాజ్, మణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో రాష్ట్రం దివాలా తీసింది

**- మద్యపాన నిషేధం అమలు చేయని సిఎంకు ఓట్లు అడిగే హక్కు లేదు : ఎన్డీఏ కూటమి నేతలు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలి రాష్ట్రం దివాలే తీసింది అని ఎన్డీఏ కూటమి నేతలు నరసింహ యాదవ్, పసుపులేటి హరిప్రసాద్, వరప్రసాద్‌లు ఆరోపించారు. ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలపై పది లక్షల కోట్ల భారం పడిందని వారు విమర్శించారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐదేళ్ళ సిఎం జగన్ పాలనపై చార్జీ షీట్ ను తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నర్సింహ యాదవ్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, బిజేపి జిల్లా ప్రధానకార్యదర్శి వరప్రసాద్ లు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఐదేళ్ళ సిఎం జగన్ పాలనలో అన్నివర్గాలు ఇబ్బందులు పడ్డాయని అన్నారు. కేంద్ర పథకాలకు తన వాటాగా రాష్ట్రం నిధులు కేటాయంచకపోవడంతో అవి పూర్తిస్థాయిలో ఆగిపోయాని వారు వెల్లడించారు. నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ వాళ్ళను జగన్మోహన్ రెడ్డి ఓట్ బ్యాంక్ గానే చూస్తున్నారని వారు విమర్శించారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పెద్దఎత్తున జగన్మోహన్ రెడ్డి పక్కదోవపట్టించారని వారు ఆరోపించారు. కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం, తెలుగుదేశం కల్పిస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే కాపు రిజర్వేషన్ ను తొలగించిన చరిత్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దని వారు చెప్పారు. మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తామని హామి ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ఏదీ నెరవేర్చలేదని వారు తెలిపారు. తిరుపతిని గంజాయి వనంగా మార్చిన చరిత్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకి ఆయన తనయుడుకే దక్కిందని వారు విమర్శించారు. ప్రజలు ప్రస్తుత ఎన్నికల్లో తిరుపతి ఎమ్మెల్యేగా ఎన్డీఏ కూటమికి చెందిన జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని, ఎంపిగా బిజేపి అభ్యర్థి వరప్రసాద్ ను కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల విధులపై సమీక్ష సమావేశం : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఈనెల 28 ఆదివారం ఉదయం 10 గంటలకు జడ్పీ సమావేశము నందు అల్ రిటన్నింగ్ అధికారులు, అల్ సెక్టోరియల్ అధికారులు అల్ తహశీల్దార్ల కు పోలింగ్ సామాగ్రి పంపిణీకి సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశం నందు జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డి ఆర్ ఓ. బి. పుల్లయ్య శిక్షణ కలెక్టర్ డి.హిమ వంశీ లతో కలిసి మే 12న పోలింగ్ సమాగ్రి పంపిణీ కేంద్రాలు ఇతర అంశాలపై ఆర్ ఓలు, మండల తహశీల్దార్లు, సెక్టోరియల్ ఆఫీసుర్లు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈనెల 28 ఆదివారం ఉదయం 10 గంటలకు జడ్పీ సమావేశము నందు అల్ రిటన్నింగ్ అధికారులు,అల్ సెక్టోరియల్ అధికారులు అల్ తహశీల్దార్ల కు మే 12 న పోలింగ్ సామాగ్రి పంపిణీకి సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశానికి వచ్చే సెక్టోరియల్ ఆఫీసుర్లు వారికి సంబంధించిన పోలింగ్ కేంద్రాల మౌలిక సదుపాయాలకు సంబంధించి పూర్తి వివరాలను తీసుకురావాలన్నారు. సంబందితా నియోజకవర్గాల లో పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసి కేంద్ర వద్ద సుమారు 2 వేల మందికి సరిపడే విధంగా పెండ్యాల,బెఫోర్ చార్ట్స్ కౌంటర్ల ఏర్పాటు చేయాలని సంబందితా అధికారులని ఆదేశించారు. మే 12 న ఉదయం 7 గంటలకల్లా సంబందించిన ఆర్ ఓలు సెక్టోరియల్ ఆఫీసర్లు రూటు ఆఫీసర్లు పి ఓ లు, ఏపీఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్స్, వీడియో గ్రాఫర్లు,పోలీసు సిబ్బంది అందరు ఉదయం 7 గంటల కల్లా వారికి కేటాయించిన నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రానికి చేరుకోవాలన్నారు. పంపిణీ కేంద్రం నందు వివిధ రకాల కౌంటర్లను ఏర్పాటు చేసి వారి అందరికీ ఎన్నికల సామాగ్రిని సంబంధిత అధికారులు పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుండి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా 13వ తేదీ పోలింగ్ పూర్తయిన తర్వాత రిసెప్షన్ సెంటర్ లో కూడా పోలింగ్ సామాగ్రి తో పాటు ఆల్ మెటీరియల్స్ ను పి ఓలు, ఏపీఓలు సెక్టోరియల్ ఆఫీసర్లు అందజేయాలన్నారు.750 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రం నందు లైటింగ్స్ పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి బిసి కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి.డాక్టర్ రాజ్యలక్ష్మి, డిఈఓ.దేవరాజులు,పి.ఓ సర్వశిక్ష అభియాన్. వెంకటరమణారెడ్డి,ఎన్నికల విభాగం నుండి సుశీల,ఉమాపతి,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

# వైకాపా ప్రభుత్వంలో లబ్ధిదారులకు జగన్ పథకాలన్నీ అందాయి

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 24 వార్డులో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. వైయస్సార్సీపి నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్సీపి అభ్యర్థి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వారి ఆదేశాల మేరకు 24 వార్డులో గడపగడపకు వైయస్సార్ ప్రభుత్వం కార్యక్రమంని నిర్వహించాం. ఈ సంక్షేమ పథకాలు నవరత్నాలు పథకాలు అని గడపగడపకు అందాయని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబంలో విద్య అర్హత ఎంత ముఖ్యమైనదో తెలుసుకుని ప్రతి పేద విద్యార్థికి అమ్మ ఒడి అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. దీనివల్ల ప్రతి పేద విద్యార్థి ఆనందంగా కార్పొరేటర్ స్కూలు నందు చదువుకుంటున్నారు అని తెలియజేశారు. అదేవిధంగా ఆటో కార్మికులకు ఆటో మిత్ర, టాక్సీ డ్రైవర్లకు, పొదుపు సంఘాలకు, ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలు మన జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారు. ప్రతి ఒక్క కుటుంబంకి కూడా నవరత్నాలు పథకాలు అందినాయి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నాయకుడు చెప్పని విధంగా మీ ఇంటి కి పథకం చేరి ఉంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు 24వ వార్డ్ ఇంచార్జ్ ఆశ కిరణ్, మున్నా, పగడాల రాజు, పుట్టం రాజా ముదిరాజ్, కంట ఉదయ్ కుమార్, మొగరాల గణేష్, కొల్లూరు హరినాథ్ నాయుడు, ఉత్తరాజ శ్రవణ్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, మాధవయ్య,జబ్బార్ బాయ్, భాష, షేక్ జిలాని భాష, శ్రీనివాసులు, శ్రీవారి సురేష్, గరికపాటి చంద్ర, వేలూరు రమేష్, మణి,సతీష్, ఎంఆర్ మురళీ యాదవ్, అస్లాం, హంస మనోహర్, చింతామణి ఎనది, బాలశెట్టి నరసింహులు, బుగ్గ హరి, సునీత సింగ్, షర్మినార్ ఠాగూర్, ముని రెడ్డి, చిలుక మురళి, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వైయస్సార్ పార్టీ ప్రచారంలో దేవస్థానం చైర్మన్ బియ్యపు మధుసూదన్ రెడ్డి విజయంకి సిద్ధం అంజూరు తారక శ్రీనివాసులు

# తిరుపతిలో నామినేషన్ల పరిశీలన ప్రారంభం

**రిటర్నింగ్ అధికారి అదితి సింగ్**

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** తిరుపతి అర్బన్ తహసీల్దార్ 167 తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో నామినేషన్ల స్క్రూటినీ నిర్వహిస్తున్న 167-తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్.



# గడపగడపకు సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

**- ఆరూరులో వైయస్సార్సీపి ఇంటింటి ప్రచారం**
**- ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి,సుపరిపాలనకు చోటివ్వండి**
**- వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి**

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** గడపగడపకు సంక్షేమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఆ పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఆరూరు పంచాయతీ పరిధిలో సన్నారెడ్డి ఆధ్వర్యంలో తంబుగారిపాళెం, మిట్ట,పెద్ద దళితవాడలు, అనగొల్లపాలెంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించారు. ఐదేళ్లలో ప్రతి ఇంటికి మంచి చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆదరించి,ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కూటమి పేరుతో కుట్రలు చేస్తున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్న ఆయన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపిస్తే సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే అందుతాయన్నారు.వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో అందిన సంక్షేమ పథకాల వివరాలను ఇంటింటికి వెళ్లి వివరించారు.అంతకుముందు ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన సన్నారెడ్డికి స్థానిక నాయకులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికి, ఇంటింటి ప్రచారాన్ని కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. జగనన్నకు ఓటేద్దాం.. సంక్షేమానికి చోటిద్దాం.జై జగన్.ఫ్యాను గుర్తుకే మన ఓటు. నినాదాలతో హోరెత్తించారు.నాయకులు జోష్ తో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామిరెడ్డి రమేష్ రెడ్డి,దేవా రెడ్డి సుధాకర్ రెడ్డి, పెళ్లూరు సురేందర్ రెడ్డి, పెళ్లూరు సుదర్శన రెడ్డి, గంగిశెట్టి మునెయ్య, పేటా రాజేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చింతలమూడి వెంకట కృష్ణయ్య, మనోహర్, పల్లం దాము, నారాయణ, కె సురేష్, జి గున్నయ్య, కోట గురుస్వామి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మీనారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## అత్యాచారం కేసులో ముద్దాయి అరెస్టు, రిమాండుకు తరలింపు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆమినిగుంటలో అత్యాచారం జరిగిన విషయం తెలిసినదే.సదరు అత్యాచారం పై చౌడేపల్లి పోలీస్టేషన్ లో క్రైం నెంబర్ 78/2024గా నమోదుచేయబడినది.ఈ కేసును చిత్తూరు దిశావిభాగము డి.యస్పి ఐ.సుధాకర్ రెడ్డి విచారణ చేయుచుండగా రాబడిన సమాచారం మేరకు దిశా డియస్పి,చౌడేపల్లి యస్సై ప్రతాప్ రెడ్డి తన సిబ్బందితో కలసి చౌడేపల్లి-పలమనేరు రోడ్డు వైపు గల బస్టాండ్ నందు వెంకటరమణ ఆలియాస్ రామును అరెస్టు చేశారు.తదనంతరం ముద్దాయిని పుంగనూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎదుట హాజరుపరచగా రిమాండుకు ఆదేశించారు.రిమాండునిమిత్తం వెంకటరమణ ఆలియాస్ రామును మదనపల్లి సబ్ జైలుకు తరలించడమైనదని డియస్పి సుధాకర్ రెడ్డి తెలిపారు.

## బోలోరొ ఢీ.. వ్యక్తి మృతి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఠానా కొత్తిండ్లుకి చెందిన సి.ఆంజప్ప చౌడేపల్లి నుండి స్వగ్రామానికి నడిచి వెళ్తుండగా వెనక నుండి బోలోరో వాహనం ఢీ కొని తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న 108 సిబ్బంది గణేష్,ప్రసాద్ లు క్షతగాత్రుని పుంగనూరు ఏరియా ఆసుపత్రికి చేర్చారు.ఆంజప్ప అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.

## వాకాడులో తృటిలో తప్పిన ప్రమాదం

**- ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం**

**వాకాడు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వాకాడు అశోక పిల్లర్ సెంటర్ సమీపంలోని స్వర్ణముఖి నది తూపిలి సరఫరా కాలువ వంతెన వద్ద శుక్రవారం రాత్రి గూడూరు నుండి వాకాడు డిపోకు వస్తున్న బస్సు అదుపు తప్పడంతో ప్రమాదం జరిగింది. స్థానికుల వివరాలు మేరకు గూడూరు నుండి వస్తున్న వాకాడు డిపోకు చెందిన బస్సు స్వర్ణముఖి చల్లకాలవ కలవర్టు తూముకి బస్సు ఢీకొనడంతో బస్సులో ఉన్న ప్యాసింజర్లకు ఎలాంటి ప్రమాదం జరగలేదు, అదుపు తప్పిన బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది. సంబంధించిన అధికారులు పరిశీలించారు.ఇది కేవలం డ్రైవర్ నిర్లక్ష్యం అని స్థానికులు ఆరోపిస్తున్నారు రాత్రి సమయం దానికి తోడుఆ ప్రాంతంలో లైట్లు లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు చెబుతున్నారు.

## గొల్లపల్లి నెర్నూరులో వైఎస్ఆర్ సీపీ ఎన్నికల ప్రచారం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రూరల్ మండలం లోని గొల్లపల్లి నెల్లూరు నెర్నూరు ప్రాంతాల్లో గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మురళీధర్ విస్తృతంగా ఎన్నికల ప్రచార నిర్వహించారు శుక్రవారం. ఎద్దెల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు .ఈ సందర్భంగా మేరిగా మురళీధర్ మాట్లాడుతూ మన రాష్ట్రం బాగుపడాలన్న పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందాల అన్న మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు మన వైయస్సార్ సిపి పార్టీ గుర్తు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించ వలసిందిగా ప్రజలను అభ్యర్థించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి.గూడూరు నియోజకవర్గ పరిశీలకులు రామచంద్రారెడ్డి రూరల్ మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి.రాష్ట్ర వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు విజయ మోహన్ రెడ్డి. మండలం పరిషత్ అధ్యక్షుడు బుధూరు గురవయ్య. కొండూరు సునీల్ రెడ్డి. .వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర వీధిలో కళ్యాణ గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కుమ్మర వీధిలో శుక్రవారం కళ్యాణ గంగమ్మ విగ్రహ ప్రతిష్టను కనుల పండుగల నిర్వహించారు వేద పండితులు సత్యనారాయణ చే నిర్మాణ దాతలు కడియాల రాజన్న పిల్లారి కృష్ణమూర్తి పిల్లరి జీవన్ ప్రకాష్ గణేష్ భాస్కర నాయుడు గందోడి సాయి కిరణ్ వరద లీలా కుమార్శ్రీ వినాయక సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఉదయాన్నే పలు రకాల హోమాలు నాడీసంధానం మూల విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట వంటి కార్యక్రమాలు జరిగాయి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు నిర్వాహకులు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు చౌడేపల్లి నడివీధి గంగమ్మ జాతర సందర్భంగా ఎక్కడ లేని విధంగా ఈ ఆలయం నుంచి అమ్మవారు పెళ్లి కుమార్తెగా ముస్తాబై చాకలి వీధికి ఊరేగింపుగా వెళుతుంది ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

**సోమల, మేజర్‌న్యూస్:** ఈతకు వెళ్లి విద్యార్థి మృతి చెందిన సంఘటన సోమల మండలంలో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. సదుం మండలం కారేవాండ్ల పల్లెకు చెందినముని-వెంకట సిద్ధుల కుమారుడు భవిత్ కుమార్ (15) మండలంలోని ఎస్ నడింపల్లికు సెలవులకు అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో నేడు ఈత కోసం చెరువుకు వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందాడు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నాని స్థానికుడే

**చెవిరెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టి మాపై దాడి చేయించారు**

**నిన్ను ప్రజలు చిదరించుకుంటున్నారు... అందుకే ఒంగోలుకు పోయావ్..**

**టిడిపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట టీడీపీ కార్యకర్తలపై దాడి చేస్తే ఆర్వో ఫిర్యాదుతో మాపైనే కేసులు పెట్టారని, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కార్యకర్తలు రెచ్చగొట్టి మాపై దాడి చేయించారని చంద్రగిరి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుబ్రహ్మణ్యం నాయుడు, దొడ్ల కరుణాకర్ మాట్లాడారు. చంద్రగిరిలో కులమతాలకు, అన్నదమ్ములకు, కుటుంబ సభ్యులకు మధ్య ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గొడవలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. నామినేషన్‌ను 25న దరఖాస్తు చెస్తామని ఆర్డీవో కు ముందుగా చెప్పడం జరిగిందని, వైసీపీ వాళ్ల గురించి అడిగితే 24 అని చెప్పారు. మళ్లీ 25 న మేము అనుకున్న సమయాన్నే వాళ్లు అడిగారు. మాకంటే అరగంట ముందు వైసీపీ వాళ్ళు దరఖాస్తు చేసుకున్నారు. నామినేషన్ రోజు చంద్రగిరి నాగాలమ్మ ఆలయాన్ని వైసీపీ రంగులతో ముంచెత్తారు. నూర్ జంక్షన్ దగ్గర విపరీతమైన శబ్దంతో పార్టీ పాటలతో ఇబ్బంది పెట్టారు. చంద్రగిరి ప్రశాంతంగా ఉండాలని తాము కోరుకుంటున్నామని వారు తెలిపారు. ఆర్డిఓ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకుల పై వైసీపీ నాయకులు దాడి చేశారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నాని చంద్రగిరి నియోజకవర్గ స్థిర నివాసి, అయితే వైసిపి నాయకులు చిత్తూరు అని చెప్పడం దారినమని పేర్కొన్నారు. చిత్తూరు రౌడీయిజం అని అంటున్నారు. చిత్తూరు చాలా ప్రశాంతమైన జిల్లా... పులివెందుల, కడప రౌడీయిజాన్ని తీసుకు వచ్చింది ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కాదా? అని వారు ప్రశ్నించారు.

పదే పదే నాన్ లోకల్ అంటున్నావు. పాకాల మండలం, పులివర్తివారిపల్లె నాని సొంత గ్రామం. నీ అరాచకాలు బయటపడటంతో ఓటమి తప్పదని భావించి ఒంగోలుకు పరారయ్యావు. ప్రకృతి వనరులు దోచుకుని మకాం మార్చావని విమర్శించారు.. ఇక్కడ ఎర్రచందనం, ఇసుక, మట్టి, మఠం భూములు పూర్తిగా స్వాహా చేశావు. సెంటు భూమి లేకుండా ఒంగోలుకు వెళ్లి పోటీ చేస్తున్నావు. మరి నీది ఏ నియోజకవర్గం అని వారు నిలదీశారు. నిన్న జరిగిన ఘటన ను ఆధారాల తో పాటు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు అమ్ములు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా, ఎల్లప్ప రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్లస్టర్ యూనిట్ బూత్ సెక్షన్ ఇన్‌చార్జ్‌ల సమావేశం



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ మరియు సెక్షన్ ఇంచార్జిల సమావేశం పలమనేరు పట్టణంలో శుక్రవారం జరిగింది. ఎన్నికల సన్నద్ధతలో తీసుకోవాల్సిన అంశాలపై మాజీ మంత్రి అమరనాథ రెడ్డి తెలియజేశారు. ఎన్నికల కోసం వైకాపా నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మైనారిటీల విషయంలో వైకాపా నాయకులు చేస్తున్న కుట్రలను ధీటుగా ఎదుర్కొని వాస్తవాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికలలో అందరూ సమన్వయంతో పనిచేసి భారీ మెజారిటీ తెచ్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి గణేష్, క్లస్టర్ ఇంచార్జ్ రామచంద్ర నాయుడు, వెంకటరత్నం, బాలాజీ నాయుడు,సెల్వ, వెంకట మునిరెడ్డి, జగదీష్ నాయుడు, స్వతంత్ర బాబు, రామ్మూర్తి నాయుడు, హరి, గిరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**పుత్తూరు, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన పుత్తూరు పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు కథనం మేరకు వివరాలు ఇలా.... పుత్తూరు పట్టణంలోని దయ్యాలగుంట వీధికి చెందిన మోనిష్ (22) హొటల్ మేనేజ్మెంట్ కోర్స్ చేసి అవ్వ తాతల వద్ద ఉంటున్నాడు. తండ్రి వెంకటేశ్వర్లు వృత్తి రీత్యా బెంగళూరులో నివాసం ఉన్నాడు. ఈ క్రమంలో మోనిష్ ఇంటికి వెళుతూ పుత్తూరు పట్టణంలోని శివాలయం ఎదురుగా ద్విచక్ర నుంచి వెలుతు పోతే చేసే క్రమంలో అదుపుతప్పి లారీ కింద పడిపోయాడు. తల భాగంలో అక్కడికక్కడే మరణించాడు. స్థానికులు ప్రమాదంపై పోలీసులకు సమాచారం అందించడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 32 వార్డులో వైసీపీ ఎన్నికల ప్రచారం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా మేరీగా మురళిని గూడూరు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని. మేరీగ మురళికుమారులు రేవంత్ చక్రవర్తి,హేమంత్ కళ్యాణ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని 32వార్డులో వైసీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగా మురళి కుమారుడు రేవంత్ చక్రవర్త ప్రచారం నిర్వహించారు గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. రేవంత్ చక్రవర్తి, మాట్లాడుతూ మా నాన్న మేరీగ మురళిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారని ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డిని మేరీగా మురళిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారం దరికీ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, బట్టా గోపి యాదవ్,మాజీ కౌన్సిలర్ నాసిన నాగులు,హర్ష,, నాసిన సుధాకర్,,శ్రీనాథ్,,మీరా అన్న,కృష్ణ ప్రసాద్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ వినోద్,శివ చైతన్య, పూర్ణ, వినోద్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో



**కోట, మేజర్‌న్యూస్:** కోట మండల పరిధిలో చెందోడు 178 ,179 పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఎంపీడీవో శంకరయ్య పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఫ్యాన్లు ,లైట్లు, నీరు, టాయిలెట్లు సమృద్ధిగా ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వీల్ చైర్, ర్యాంపు ఏర్పాట్లను పరిశీలించారు.ఎన్నికల సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలవకూడదని సూచించారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శ్రీచైతన్య ప్రభంజనం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జేఈఈ మెయిన్స్- 2024 ఫలితాలలో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. జిల్లాకు చెందిన విద్యార్థులు వివిధ విభాగాలలో బి. హరికృష్ణ నాయక్ 309 వ ర్యాంకు, పి. నిఖిల్ 333, వై.ఎల్ కుమార్ రెడ్డి 562, పి.యల్. కుషల్ 683, రోహిత్ 975 ఏ.ఉజ్వల్ కుమార్ 1042, మహితాచౌదరి 1087, ఎ.ప్రేమానంద రెడ్డి 1149, జి.యశ్వంత్ సాయి 1340, కె. జ్యోష్ణ 1540, ఎ.గణేష్ కుమార్ రెడ్డి 1826, పి. మహిత 1960, పి.శివ చరన్ 2216, యస్. సాహిత్య 3277 టి. వేనికా చౌదరి 4696, ఎ. తేజశ్విని 4704, టి.పవిత్ర 4930 వంటి అత్యుత్తమ ర్యాంకులతోపాటు 31 మంది పదివేల లోపు ర్యాంకులు, అలాగే సుమారుగా 115 మంది విద్యార్థులు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక NIT - IIITలలో సీట్లు సాధించగలిగే ర్యాంకులు పొందారు. అలాగే జూన్ మొదటివారంలో జరిగే జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు 405 మంది అర్హత సాదించారు. రాబోవు అడ్వాన్స్ ఎగ్జామ్లో కూడా ఉత్తమ ర్యాంకులు సాధిస్తారనే ధీమాను వ్యక్తపరిచారు. ఇంతటి ఉత్తమ ఫలితాల సాధన అనేది పటిష్ట ప్రణాళిక, అంకితభావం గల అధ్యాపకులు, పోటీపరీక్షల కోసం ప్రత్యేకంగా రూపొందిం చబడిన ఆబ్జెక్టివ్ మెటీరియల్స్ విద్యార్థుల కృషి కారణమని డెరెక్టర్లు సుష్మశ్రీ మరియు నాగేంద్రకుమార్ తెలియజేస్తూ, ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య తిరుపతి జోన్ ఎ.జి.యం. బి.వి.ప్రసాద్, డీన్లు కె.ఎల్.జి.ప్రసాద్, రామమోహనరావు, బి. సంపత్ కుమార్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## 29న జిల్లా అండర్ 15 అండర్ చదరంగం పోటీలు

**తిరుపతి రవాణా, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చేస్ అసోసియేషన్ అధ్వర్యంలో తిరుపతి యూత్ హాస్టల్, వేదికగా, 29 వ తేదీ సోమవారం తిరుపతి జిల్లా అండర్ 15 అండర్ చదరంగా పోటీలు జరుగుతాయని అసోసియేషన్ కార్యదర్శి హెచ్. శ్రీనివాస సూరి తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారుల రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 9885238474, టోర్నమెంట్ డైరెక్టర్ శివకేశవులు 8008473330 సంప్రదించాలని కోరారు.